డిసెంబర్ 2006  Rs. 13 /-

చందమామ

60 సంవత్సరాలుగా విజ్ఞాన వినోదాలు విరజిమ్ముతూన్న విశిష్ట పత్రిక!



TREASURE-TROVE FOR TALENTED TOTS
Junior
CHANDAMAMA
December 2006 Rs. 15/-
THE LEGEND BEHIND THE CHRISTMAS TREE
See Page 48
STORIES AND ACTIVITIES SPECIALLY CREATED FOR CHILDREN BELOW 9 YEARS

చికున్ గున్యా
డెంగ్యూ రాక్షసులను
హతమార్చడానికి
కత్తులు దూయండి



దోమలకు కూడా పేర్లున్నాయని మీకు తెలుసా?

ఈడిస్ దోమలు - పిల్లలనూ, పెద్దలనూ; స్త్రీలనూ, పురుషులనూ ఏకంగా అందరినీ కదలనీయకుండా చేసి గడగడలాడించే వ్యాధులను కలిగిస్తున్నాయి!

* ఈడిస్ ఈజిప్టి - అనే జాతి దోమలు వైరస్‌ను వ్యాపింపజేస్తాయి.

మిమ్మల్ని మీరు 'సంరక్షించు'కోవడానికే ఈ సమరం!



1. శరీరం వెలుపలికి కనిపించకుండా పొడవాటి చేతుల దుస్తులు ధరించండి.
2. శరీరంలో వెలుపలికి కనిపించే చోట మీకు అలెర్జీ లేదంటే దోమల మందులను (మస్కిటో రిపెలెంట్స్) రాసుకోండి.
3. నిద్రపోయేప్పుడు తప్పక దోమతెరలు వాడండి.
4. ఇంట్లో అలంకారం కోసం చేపలతొట్టె (అక్వేరియం) ఉన్నట్లయితే, కనీసం రెండు మూడు రోజులకోసారి నీళ్ళు మార్చండి.
5. ఓవర్‌హెడ్ ట్యాంకులకు మూతలు పెట్టమని మీ పెద్దలకు చెప్పండి.
6. ఫ్రిడ్జ్‌లో రెండు రోజులకన్నా ఎక్కువగా తాగునీరు ఉంచకండి. నీళ్ళు పారబోసి, బాటిల్స్ శుభ్రం చేసి తాజానీళ్ళతో నింపండి.
7. మీరు చదువుకునే గదినీ, కూర్చునే చోటునూ శుభ్రంగా ఉంచుకోండి. దోమలకు చోటిచ్చే చెత్తాచెదారం చేరకుండా చూసుకోండి.

మన పిల్లల ఆరోగ్యం దృష్ట్యా మీ పత్రిక వెలువరిస్తున్న సూచనలు.



చందమామ

సంపుటి: 59 డిసెంబర్ 2006 సంచిక: 12



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందమామ క్విజ్ - 9 (అక్టోబర్ '06)

విజేతలకు అభినందనలు

1. మెట్టు శ్రీనివాసరెడ్డి, నాయుడు పల్లె గ్రామం-523 332 (ఆం.ప్ర)
2. వై. హిమబిందు, హైదరాబాద్ - 500 044 (ఆం.ప్ర)
3. ఎం. చంద్రశేఖరరెడ్డి, నాయుడు పల్లె గ్రామం -523 332 (ఆం.ప్ర)
4. ఎ.వి. నరేస్, హైదరాబాద్ - 500 044 (ఆం.ప్ర)



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

పరిసరాల పరిశుభ్రతే తక్షణ కర్తవ్యం

మొదట చికున్‌గున్యా, ఇప్పుడేమో డెంగ్యూ మన ప్రజలను గడగడలాడిస్తున్నాయి. గత మే మాసం నుంచి దాదాపు ఆరు నెలలుగా ఎక్కడ చూసినా ఈ వ్యాధులే చర్చలకు కేంద్ర బిందువుగా మారాయి.

ఆఫ్రికాలో వంకరగా ఉన్న చెట్టు పేరు మీదుగా చికున్‌గున్యా అనే పేరు వచ్చిందని చెబుతారు. ఈ వ్యాధి బాధితులు కొన్నాళ్ళపాటు కీళ్ళనొప్పులతో తిన్నగా నడవలేని బాధలకు లోనవుతారు. డెంగ్యూను వైరస్ ద్వారా ప్రబలే వ్యాధిగా నిర్ధారించారు. ఈ రెండు వ్యాధులకు కూడా దోమ కాటే కారణమని పరిశోధనల ద్వారా తెలియ వచ్చింది. అందువల్ల ఈ జ్వరాలు రాకుండా జాగ్రత్త పడాలంటే దోమలను నిర్మూలించడమే ఏకైక మార్గం!

దోమలు ఎక్కువ కావడానికి ప్రధాన కారకులు ఎవరు? మనమే. ఎటు చూసినా చెత్తా చెదారం పేరుకుపోయేలా చేయడం; పరిసరాలలో నీళ్ళు నిలవడాన్ని పట్టించుకోకపోవడం– ఈ రెండే దోమలు పెరగడానికి ముఖ్యమైన కారణాలని అందరికీ తెలిసినదే.

అందువల్ల పరిసరాల పరిశుభ్రతకు ప్రజలూ, ప్రభుత్వమూ కలిసికట్టుగా యుద్ధ ప్రాతిపదికలో పనిచేయాలి. ప్రభుత్వం అంటే ఏమిటి? మనం ఎన్నుకున్న ప్రతినిధులు నడిపేదే కదా? అందువల్ల మనమందరం కూడా మన బాధ్యతలను గుర్తెరిగి నడుచుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. శుభ్రత అన్నది మన స్వభావానికి ప్రతిబింబం మాత్రమే కాదు; ప్రజారోగ్యానికి మూలాధారం అన్న సత్యం గుర్తుంచుకుని అప్రమత్తతతో కార్యాచరణకు పూనుకోవాలి.

సంపాదకుడు : **విశ్వం**



పాఠకుల లేఖలు

'పాఠకుల లేఖలు' వుళ్ళీ ప్రారంభించినందు కు ''చందవూ వు ''కు అభినందనలు. నా చిన్ననాటి నుండి వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే ''చందవూ వు '' అంటే నాకు ప్రత్యేక అభిమానం. '25-ఏళ్ళనాటి చందవూ వు కథ' ఎల్లప్పుడూ వు వ్ముళ్ళి ఎంతగానో అలరిస్తుంది. అలాగే 'భారతదర్శిని'శీర్షిక తో దేశంలోని చారిత్రక ప్రదేశాలను పరిచయం చేస్తున్నందు కు ''చందవూ వు ''కు ప్రత్యేక కృతజ్ఞతలు.

– కొవ్వూరి జగా శ్రీనివాసరెడ్డి, కొంకుదురు (ఆం.ప్ర)

''చందవూ వు ''ను నేను నలభైఏళ్ళ నుండి చదువుతున్నాను. నాకు యాభైఏళ్ళు వచ్చి వుసలివాడిలా కనిపిస్తున్నా, 60 ఏళ్ళు దాటిన 'చందవూ వు' వూత్రం ఇంకా పదహారేళ్ళ పిల్ల లాగ ఉంది. అంటే ఈ గౌరవాలన్నీ చందమామ మేనేజ్‌మెంట్ వాళ్ళకి మాత్రమే. ఈ చందవూ వు ఇలాగే వూవు నివు నువు ల తరం దాటి కొనసాగాలని ఆశిస్తున్నాను. కథలు, పోటీలు అప్పటిలాగే అద్భుతంగా ప్రచురిస్తున్నందు కు కృతజ్ఞతలు.

– పులిజాల రవీందర్ రావు, హైదరాబాదు (ఆం.ప్ర)

చాలా సంవత్సరాల తర్వాత ఇటీవలే చందవూ వు చదివాను. చివరగా నేను పన్నెండేళ్ళ వయసు లో చదివిన జ్ఞాపికం. నాకు కొంత చదవడం వచ్చేసరికే అక్షరాలు కూడబలుక్కుని చదవడం నేర్చుకున్నది చందవూ వు లోనే. చందవూ వు లో వచ్చే కథల కోసం. చందమామ ముచ్చటైన బొమ్మలను మళ్ళీ కాపీకొడుతూ, అవ్మును, నాన్నను, ''బాగా వేశావూ ?'' అని అడిగే వాళ్ళం. చందవూ వు కోసం వేం పిల్లలు నలుగు రం పోటీలు పడి చదివేవాళ్ళం. తరు వాత ఎందు కు ఆ అలవాటు పోయిందో తెలీదు. వుళ్ళీ ఇన్నాళ్ళకు 'రాకాసీలోయ', 'బేతాళ కథలు' చదువుతుంటే అదే అనుభూతి, అదే అనిర్వచనీయ ఆనందం. నా చిన్ననాటిస్నేహితురాలిని కలిసినట్లుంది. నా పుట్టిన రోజు దప జన్మదినానికి నాకు లభించిన 'అమూల్యమై కానుక'లా అనిపించింది.

– యం. ఏ. వసజ, హైదరాబాదు (ఆం.ప్ర)



ఎవరికెంత ప్రాప్తమో...

కైతేపల్లి అనే గ్రామంలో ఉన్న గంగయ్య, రంగయ్యలు ఇరుగు పొరుగులు. భార్యలు చేసిన అప్పడాలు, ఒడియాలు పట్నంలో అమ్ముకొని రావడం వాళ్ళ వృత్తి. చాలీ చాలని ఆదాయం కారణంగా, వాళ్ళ భార్యలు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండేవాళ్ళు.

ఒక రోజున గంగయ్య భార్య గౌరమ్మ నులక మంచం మీద గుమ్మడి వడియాలు పెడుతూ, రంగయ్య భార్య రాజమ్మతో, "చూడు, ఇప్పుడే బతకడానికి కటకటగా ఉంది. రేపు మనకు పిల్లా జెల్లా పుడితే, ఈ చాలీ చాలని ఆదాయంతో ఇల్లు గడవడం ఎలా?" అన్నది ఉస్సూరుమంటూ.

"అవును మరి. నాకూ అదే దిగులుగా ఉంది. మన మగవాళ్ళకు వేరే ఏదైనా మంచి ఉద్యోగం ఉంటే తప్ప, లేకపోతే ముందు ముందు చాలా ఇబ్బందుల్లో పడతాం," అన్నది రంగయ్య భార్య.

తరచూ వాళ్ళిద్దరి మధ్యా ఇలాంటి సంభాషణ జరుగుతూ ఉండేది. ఈ పరిస్థితుల్లో, రాచూరి జమీందారు, మొక్కు తీర్చుకోవడానికి శ్రీశైలం వెళుతూ, ఆ రాత్రి గ్రామ శివార్లలో విడిది చేస్తారన్న వార్త తెలిసింది. వేకువ జామునే ఆయన ప్రయాణం కొనసాగిస్తారనీ, రాత్రి భోజనానికి ముందు ఆయన దర్శనం దొరుకుతుందనీ, గ్రామంలో చెప్పుకోసాగారు.

"మన మగవాళ్ళు జమీందారు దర్శనం చేసుకుని, ఏదైనా ఉద్యోగం సంపాయించగలిగితే, మన కష్టాలు తీరిపోతాయి!" అనుకున్నారు గౌరమ్మ, రాజమ్మలు. ఇద్దరూ తమ తమ భర్తలతో, "రాత్రి మీరు జమీందారు గార్ని కలుసుకుని, దివాణంలో ఏదైనా ఉద్యోగం సంపాదించండి," అంటూ గట్టిగా చెప్పేశారు.

"అప్పడాలు అమ్మడానికి పట్నం వెళ్ళి సాయంత్రానికి తిరిగిరాలేకపోతే, జమీందార్ని

మాచిరాజు కామేశ్వరరావు



గార్ని దర్శించలేను. అందు వల్ల, ఈ రోజు పట్నం వెళ్ళను," అన్నాడు గంగయ్య భార్యతో.

"గంగయ్య పట్నం రాడట! నేను మాత్రం వెళతాను. చీకటి పడకుండా తిరిగి వచ్చేస్తాను," అంటూ, అప్పడాల సంచీ నెత్తిన పెట్టుకుని బయల్దేరాడు రంగయ్య.

రంగయ్య పట్నంలో సాయంత్రానికల్లా సంచీలోవున్న అప్పడాలు అమ్మేసీ తిరుగు దారి పట్టాడు. త్వరగా గ్రామం చేరాలని అతడు అడవిలోని ఒక అడ్డదారిన నడుస్తూండగా, పెద్ద పెట్టున వర్షం ఆరంభమైంది. దానితో పాటు చీకటి కమ్ముకుంటూండడంతో, దూరంగా నక్కలా, ఇతర అడవి జంతువులూ అరుపులు మొదలయినై. రంగయ్య భయంతో నలు దిక్కులూ చూసీ, దారి పక్కన పాడు పడిన ఒక అమ్మవారి గుడి కనబడడంతో, గబగబా అక్కడికి చేరి, బయటినుంచే భక్తితో రెండు చేతులూ జోడించాడు.

ఇంతలో, "రంగయ్యా, బాగున్నావా?" అంటూ గుడిలోంచి, ఒక శ్రావ్యమైన కంఠ స్వరం వినిపించింది.

రంగయ్య నిర్ఘాంతపోయి, "నువ్వెవరివి, తల్లీ! ఈ గుడిలోని అమ్మవారి దేవతవా?" అని అడిగాడు.

"ఈ గుడిలో కొంతకాలంగా అమ్మవారు లేరు. నేను శిథిలావస్థలో వున్న గుడులూ, ఆలయాలూ సందర్శిస్తూ తిరిగే దేవతను. నీ భక్తిభావం నాకు సంతోషం కలిగించింది. నీకో వరం ఇవ్వదలిచాను, కోరుకో!" అన్నది అదృశ్య దేవత.

"నా మీద దయ చూపినందుకు, వెయ్యి దణ్ణాలు, తల్లీ! విష సర్పాలూ, భయంకరమైన అడవి మృగాల అరుపుల మధ్య, ఈ చీకట్లో చిక్కుకు పోయాను. నన్ను క్షేమంగా ఇల్లు చేర్చు," అన్నాడు రంగయ్య.

"వెళ్ళిరా! నీకెలాంటి ప్రమాదం కలగదు," అన్నది అదృశ్యదేవత నవ్వుతూ.

ఆ విధంగా క్షేమంగా ఇల్లు చేరాడు రంగయ్య. అంతలో గంగయ్య అక్కడికి వచ్చి, "మనం జమీందారును కలవాలి కదా! ఇంత ఆలస్యంగా వచ్చావేం? వేగిరం బయల్దేరు," అన్నాడు.

అప్పుడు రంగయ్య, అడవిలో జరిగిందంతా చెప్పి, "ఇంకా ఆలస్యమై ఉండేది. ఆ

అద శ్యదేవత వరం మిూ్యాన ేవు ంగా ఇల్లు చేరావు ,'' అన్నాడు .

``అలాగా!'' అంటూ భర్తగంగయ్యపిక్కనే మన్న గౌరవు్మ తలవై పీంది. పొమూగంట తర్వాత రంగయ్యూ, గంగయ్యూ జవీ ందారు ను చూసుందు కు కదలబోతు న్నంతలో ఆమె, పేద్దగా అరిచి, పిక్కనేమన్న ను లక వుంచం వీ ద వాలి, విలవిలలాడిపోతూ , భర్తతో, ``నన్ను వెంటనే పట్నం వైద్యుడి దగ్గరకు తీసుకువెళ్ళకపోతే, నీకు దక్కను,'' అన్నది.

గంగయ్య కంగారు పిడి పిరు గు న వెళ్ళి బాడు గ బండిని తీసు కువచ్చాడు . అయి నా, రంగయ్యూ కలిసీ గౌరవు్మను బండిలో పడు కో బెట్టారు .


'నేను కూడా నీకు సాయు ంగావస్తాను , గంగయ్యూ!'' అన్నాడు రంగయ్య.


``వద్దన్నయ్యూ! ను మ్వూజవీ ందారు గారిని కలవాలిగదా,'' అన్నది గౌరవు్మ ఆయూసి పడు తూ .

తర్వాత, బండి అడవిని సివీ పీంచగానే, గౌరవు్మ లేచి కూర్చున్నది. ఆమె బండివాడికి బాడు గల్చు చ్చి పిరాుసీంది.

ఇదంతా వింతగా చూ స్తున్న గంగయ్య, ఆమెను, ``ఇక్కడ దిగడం దేనికి? నీగుండె నొప్పి ఎలామూది?'' అని అడిగాడు .

``గుండెనొప్పీ లేదు , వల్లకాడూ లేదు !ఆ వెర్రిబాగుల రంగయ్య, అదృశ్యదేవతను పినికి వూ లినవరం కోరాడు . అతగాడికి అంతే ప్రాప్తిం వు రి! చూ స్తాండు , నేను వు న జాత





కాలు వూర్చేస్తాను," అన్నది గౌరవ్మ ఎంతో ధీవూగా.

వాళ్ళు పిదుతూ లేస్తూ, అవ్మవారి గుడిని చేరేసరికి అర్ధరాత్రి అయ్యింది. గౌరవ్మ గుడి వుందు నిలబడి చేతులు జోడించి, "తల్లీ! కనబడని దేవతవ్మా! నాకూ ఒక వరం ఇవ్వూ," అంటూ పేద్దగా గొంతెత్తి వేడుకున్నది.

"నోరు విడిచి అడిగావుకదా, నీకూ వరం ఇస్తాను," అన్నది అదృశ్యదేవత నవ్వుతూ.

"తల్లీ! నేను వునసులో ఏం అనుకుంటే అది జరిగిపోయే వరం ఇవ్వూ," అన్నది గౌరవ్మ.

"వరం ఇచ్చాను, ఇకవెళ్ళు! నేనూ మరొక గుడిని సందర్శించేందుకు వెళుతున్నాను," అన్నది అదృశ్యదేవత.

గౌరవ్మ అనందంతో పొంగిపోతూ, "ఈ కటిక చీకటిలో బుద్ధివున్నవాళ్ళెవరూ ఇంటి దాకా నడిచి వెళ్ళరు. దేవత ఇచ్చిన వరం వూదికదా!" అని భర్తతో అంటూ, కళ్ళు వూసుకుని వునసులో, "వేం కళ్ళు వూసీ తెరిచేలోపల వూ ఇంటి వుందు వుండాలి!" అనుకున్నది.

ఆ వురుక్షణం భార్యాభర్తలిద్దరూ, వాళ్ళ ఇంటి వుందున్నారు. ఆసిరికే రంగయ్య, జవీందారును చూసి తిరిగి వచ్చాడు. ఉల్లాసింగా వున్న గౌరవ్మతో, "నాకు జవీందారు దివాణం ఉద్యోగం దొరికింది. ఇంతకూ, నీ గుండెనొప్పి ఎలావుంది, చెల్లెవ్మా?" అన్నాడు.

"నా గుండెనొప్పి మాటకేంగాని నీకు జవీందారు దగ్గర బండచాకిరీ చేయూలని రాసి పెట్టివున్నది. వూకా ఖర్మ పిట్టలేదు. నేను అదృశ్యదేవత నుంచి అద్భుత వరం సింపాదించాను," అన్నది గౌరవ్మ ఎంతో గొప్పిగా.

"అవునా! వురి, ఎవరికెంత ప్రాప్తమో అంతే దక్కుతుంది. ఇంతకూ నువ్వూ దేవత నుంచి సింపాదించిన వరం ఏవిటీ?" అని అడిగింది, పిక్కనే వున్న రంగయ్య భార్య రాజవ్మ.

"నేను వునసులో ఏవనుకుంటే, అది జరిగే వరం! ఇంతకు వుందు అడవిలో వున్న వేం, రెప్పపాటు కాలంలో, వూ ఇంటి వుందు వుండాలని కోరుకున్నాను. అనుకున్నది అక్షరాలా జరిగింది," అన్నది గౌరవ్మ ఆనందంగా.

గంగయ్య, భార్య ఆనందానికి అడ్డు పడుతూ, ''కళ్ళు మూసి తెరిచేలోపల ఇంటి ముందు ఉండాలి అని పినికిమాలినవరం కోరి, దేవత ఇచ్చిన వరాన్ని వృథా చేశావేమో అన్న అనుమానం, నాక్కలుగుతున్నది. ఇకపైనీ మనసులో అనుకున్నవేవీ జరక్కపోవచ్చు!'' అన్నాడు దిగులుగా.

భర్త చెప్పిన దాంట్లో ఏదో వాస్తవం ఉన్నదనుకున్న గౌరమ్మ, 'నిజంగానే ఇక వరం పని చేయదేమో! అనుకున్నవి జరగవేమో!' అని మనసులో ఆందోళన పడుతూ, పైకి మాత్రం బింకంగా, ''చూడు, నా వరం మహిమ! మన పెంకుటిల్లు పెద్ద భవంతి అయిపోవాలి,'' అని మనసులో ఒకటికి రెండు సార్లు అనుకున్నది. ఐతే, పెంకుటిల్లు, పెంకుటిల్లుగానే మిగిలిపోయింది. భవంతిగా మారలేదు! దాంతో అందరికీ గౌరమ్మ చేసిన పొరబాటు తెలిసిపోయింది.

మర్నాడు రంగయ్య సామానులు సర్దుకుంటూ మిత్రుడితో, ''గంగయ్యా, సెలవు మిత్రమా,'' అన్నాడు.

''వెళ్ళిరండి రంగయ్యా. నిన్న రాత్రి నీతో వచ్చి జమీందార్ను కలుసుకుని ఉంటే, ఇప్పుడు నేను కూడా నీతో పాటు బయలుదేరే వాణ్ణి. అయినా, నేను ఇక్కడే ఉండిపోవాలని ఉన్నది. ఎవరికెంత ప్రాప్తమో ఎవరూ చెప్పలేరు కదా!'' అన్నాడు గంగయ్య.

''ఎందుకలా బాధపడతావు గంగయ్యా. నేను వెళ్ళి ఉద్యోగంలో చేరాక, పట్నంలో నీకొక కిరాణా దుకాణం ఏర్పాటు చేస్తాను. వ్యాపారం చేసుకోవచ్చు. మన ఆడవాళ్ళిద్దరూ ఇన్నాళ్ళిక్కడ అక్కాచెల్లెళ్ళలా ఉన్నారు కదా, మీరూ మాతో రండి,'' అన్నాడు రంగయ్య.

ఆ మాట వింటూ అక్కడికి వచ్చిన గౌరమ్మ, ''అత్యాశకు పోయి వచ్చిన అవకాశం జారవిడుచుకున్నాను. అదృష్టంలో మిమ్మల్ని మించిపోవాలనుకున్న నాకు, అదృశ్యదేవత మంచి గుణపాఠం నేర్పింది. నీ మేలు ఈ జన్మకు మరిచిపోను అన్నయ్యా,'' అన్నది.

రంగయ్య మిత్రుడి చేతిని ఆప్యాయంగా పట్టుకున్నాడు. గంగయ్యా, గౌరమ్మలు రంగయ్యకేసి కృతజ్ఞతగా చూశారు.



ఎవరి బాధలు వారివి!

చిలకలపాడి జమీందారు గారి దివాణంలో పనిచేసే ఉద్యోగుల్లో సుకుమారుడు, మనోహరుడు అనే ఇద్దరు యువకులుండేవారు. వారిద్దరిమధ్యా పరిచయం ఏర్పడి క్రమంగా మంచిస్నేహితులయ్యారు.

రోజూ సాయంత్రం వేళ గోవిందయ్య అనే తినుబండారాల వ్యాపారి దివాణం దగ్గరకు వచ్చేవాడు. చాలా మంది ఉద్యోగులు అతడి దగ్గర, అరిసెలు, లడ్లు, గారెల్లాంటివి కొని తినేవారు. సుకుమారుడు మాత్రం ఎన్నడూ కొనేవాడు కాదు. మనోహరుడికి మాత్రం రోజూ కొనుక్కుని తినడం అలవాటు.

మనోహరుడు తరుచూ, "నువ్వెప్పుడూ కొనవేంటి?" అని సుకుమారుణ్ణి అడుగుతూండేవాడు. దానికి సుకుమారుడు, "ఉదయం కడుపునిండా తిని వస్తాను. మధ్యాహ్నం ఎలాగూ భోజనానికి వెళ్ళాను గదా. ఇంకేం తినగలను!" అనేవాడు.

"అలాగా, అదృష్టవంతుడివి! నీ భార్య ఉదయాన్నే లేచి వండిపెడుతున్నది. నా భార్య బారెడు పొద్దెక్కితేగాని లేవదు. ఈ విషయమై మా మధ్య గొడవలు జరుగుతూంటాయి," అని చెప్పాడు మనోహరుడు. దానికి, "ఎవరిబాధలు వారివి!" అంటూండేవాడు సుకుమారుడు.

సుకుమారుడు ఇలా అన్నప్పుడల్లా, మనోహరుడికి ఎక్కడలేని ఆశ్చర్యం కలుగుతుండేది.

ఒకనాడు సుకుమారుడు, మనోహరుడితో, "రేపు నా పుట్టిన రోజు. ఉదయం రా. ఇద్దరం ఫలహారం చేసి దివాణానికి బయల్దేరదాం," అన్నాడు.


మర్నాడు మనోహరుడు, సుకుమారుడింటికి వచ్చాడు. సుకుమారుడి భార్య ఎంతో మర్యాదగా మనోహరుణ్ణి కూర్చోమని, "ఫలహారం తెస్తాను," అంటూ, గారెలు, బూరెలు తెచ్చి, భర్తకూ అతడికీ వడ్డించింది.

ఒక గారెను నోట్లో పెట్టుకున్న మనోహరుడు భయభ్రాంతుడైపోయాడు. ఇటుకముక్కలా మాడి నమలబోతే పళ్ళు జివ్వుమన్నాయి. సుకుమారుడు మాత్రం తాపీగా వాటిని నమిలి చేతులు కడుక్కున్నాడు.

ఇద్దరూ దివాణానికి బయలుదేరారు. దారిలో సుకుమారుడు, మనోహరుణ్ణి, "ఎలావుంది ఫలహారం?" అని అడిగాడు. "నువ్వు తరచూ, 'ఎవరి బాధలు వారివి!' అని ఎందుకంటావో ఇప్పుడు అర్థమైంది!" అన్నాడు మనోహరుడు ఉస్సురుమంటూ.

–రావు ఎస్. ఎస్.





రాకాసిలోయ

16


[ఇద్దరు కోయ యువకులు తోడుగా బయలుదేరిన కేశవుడూ, అతడి అనుచరులూ, అత్యంత చాకచక్యంతో బ్రహ్మామిత్ర సైనికుల కనుగప్పి, ఒక కొండ సొరంగం నుంచి ప్రవహిస్తున్న నదీ జలం ద్వారా, అక్కడి నుంచి ఒక జలపాతంలోకి దూకి, సురక్షితంగా నది ఆవలి తీరానికి ఈదసాగారు. కాని, వాళ్ళు నదీ తీరాన్ని చేరుతూనే, దాని ఒడ్డున కొందరు ఆటవికుల్ని చూశారు. తరవాత-]

నది ఒడ్డున నిలబడి తమ కేసి చూస్తున్న ఆటవికుల్ని చూస్తూనే, కోయ యువకులు కీచుమన్నారు. ఆ ఆటవికులు తమ జాతి వాళ్ళు కాదు. వాళ్ళకూ తమకూ జాతివైరం ఉన్నది. తాము వాళ్ళ కంటబడటం అంటే పోరు తప్పదు. జలపాతంలో నుంచి నదిలోకి పడినప్పుడు, తమ ఆయుధాలన్నీ-ఒక కత్తి తప్ప-నీటిపాలైనవి.

"జ్యేష్ఠా, కనిష్ఠా! మీ ఆయుధాలన్నీ సురక్షితంగా ఉన్నవా? ఈ ఆటవికులు శత్రువులో, మిత్రులో తెలియటం లేదు. వాళ్ళు మొత్తం ఐదుగురికన్న ఎక్కువ లేరు. పోరు తప్పక పోతే, మన ఆయుధాలే మనకు రక్ష!" అన్నాడు కేశవుడి ముసలితండ్రి.

కేశవుడూ, జయమల్లూ కూడా తమ నడుముకు వేలాడుతున్న కత్తులు తప్ప, సర్వం పోగొట్టుకున్నారు. ఒడ్డున నిలబడి తమ కేసి చూస్తున్న ఆటవికుల దగ్గర బాణాలున్నట్టు లేదు. అలాంటి పరిస్థితిలో తమను వాళ్ళు దూరాన్నుంచి ఏమీ చెయ్యలేరు.

జయమల్లూ, కేశవుడూ ఇలా ఆలోచిస్తూ కాళ్ళకు నేల తగలగానే, ఈతమాని, ఒడ్డు



కత్తులు దూసి లోపలే ఆటవికులు అర్ధు దు గ ర్రా వాళ్ళ పై దికి ఉరికార్ర. స్థూలకాయ్రు ఢ అటూ ఇటూ గెంతుతూ, రొప్పుతూ, "మంచి గిత్తల్లాంటి కుర్రాళ్ళు. కాళ్ళూ చెయ్యీ విరి చారో, పీ ప్రాణాలు తీస్తాన్ర. ఒక్క గాయం కాకూడదు, ఒక్క దెబ్బ తగలకూడదు. జాగ్రత్తగా పట్టుకోండి," అని అరవసాగాడ్రు.

ఆటవికులు అర్ధు దు గ ర్రా సి డిగాలిలా వచ్చి పై దపిడటంతో, కేశమడికీ, జయ్రు పు ల్లు క్కూడా ఆత్మర´ణకు తవు కత్తులు ఉపయోగించే అవకాశం లేకుండా పోర్రు ంది. వాళ్ళ్ళ ఆటవికుల్ని ఎవ్రు ర్కొని పిడికిళ్ళతో పొడ్ర స్తూ, కాళ్ళతో వాళ్ళ డొక్కల్లో బలంగా తన్న సాగార్ర. ఆటవికులు పూత్రం వాళ్ళన్ర తిరిగీ బలంగా కొట్టకుండా, కాళ్ళ్ళ పట్టుకుని కింద పడవే సేందు కు ప్రియు త్నించార్ర. కొద్ది నివు షాల్లో వాళ్ళ ప్రియు త్నం ఫలించింది. కేశవ్రుణ్ణీ, జయ్రు వు ల్లు నూ ఇద్దరేసీ కాళ్ళ్ళ పట్టుకుని కిందకు పడదోసి, తాళ్ళతో వాళ్ళ చేతు ల్ని బిగించి కట్టార్ర.

వు సిలివాడ్రూ, కోయ్రు య్రు వకులూ పిరి గెత్తిన చెట్ల ప్రాంతాన్నుంచి పెద్దగా అర్ర పిడ్రూ, పెడబొబ్బలూ వినిపించసాగినై. "అవసరం అర్రు తే చంపండి. కాని, ప్రాణాలతో పారి పోనీకండి!" అంటూ ఒక కంఠం భీకరంగా గర్జిస్తున్నది. తన తండ్రీ, కోయ్రు య్రు వకులూ ప్రివూ దంలో చిక్కుకున్నారని కేశవ్రు గ్రహిం చాడ్ర. కాని, తన ఇప్పిడ్ర నిస్సిహాయ్రు ఢ...

ఆటవికుల నాయకుడైన స్థూలకాయ్రు ఢ చేతు లు కట్టబడిన్రు కేశవ్రుణ్ణీ, జయ్రు వు ల్లు నూ పిరి´గా చూస్తూ, "దు క్కల్లాంటి

కేసీ నడవసాగార్ర. అంతలో ఆటవికుల్లో ఒకడ్రు వెనుదిరిగి పెద్దగా కేక వేశాడు. ఆ వెంటనే ఒక పేద్దరాతి చాటు న్రుంచి పులిచర్మం తలకు కట్టుకునిన్రు, ఒక స్థూలకాయ్రు ఢ అక్కడికి వచ్చాడ్ర. అతడి దృష్టి నీటిలో న్రుంచి ఒడ్డుకు వస్తున్న కేశవ్రుపూ వాళ్ళ పై ద పడింది. వెంటనే అతడు అదిరిపడుతూ, "అర్రు దు గ ర్ర జవూ జట్టీల్లాంటి వెధవలు! వీళ్ళందర్నీ పట్టుకోవటం వు న వల్ల ఎలా అవుర్రు ంది? వాళ్ళన్ర కూడా కేకవేయ్రు ండి!" అన్నాడ్ర.

"జ్యేష్ఠా, కనిష్ఠా! ఈ దు ర్మార్గుల పని పీ ర చూ డండి. ఈలోపిల వీళ్ళకు సిహాయ్రు ం వచ్చే ఆ నీచు ల్ని వే వు పిరలోకయూ త్రకు పంపిడాం," అంటూ వు సిలివాడ్రు ఒడ్డు పై దికి ఎగిరి చెట్ల కేసి పరిగెత్తాడు. అతడికి వెనకగా కోయ్రు య్రు వకులు కూడా చేరి

కు(రాళ్ళు! నా నౌకర్ల అయ్యిదు గు రినీ వట్టి చేతు లతోనే చావ చితకకొట్టారు!" అంటూ నవ్వసాగాడు.

"మా కత్తులు మా కిచ్చి, నీ నౌకర్లూ నువ్వూ కూడా రండి, పోరాడదాం!" అంటూ కేశవుడు పిడుగులాగా గర్జించాడు.


స్థూలకాయుడు ఆ మా టలకు నవ్వుతూ, "కత్తులూ, బాణాలూ ఉపయోగిస్తే ఎవరో ఒకళ్ళు చావక తప్పదు. చాలా ధననష్టం!" అన్నాడు.

కేశవుడూ, జయుడు ల్లూ ముఖముఖాలు చూసుకున్నారు. వాళ్ళకా క్షణంలోనే తాము ఎలాంటి దుర్మార్గుల చేత బంధీ చేయబడ్డారో అర్థమైంది. వీళ్ళు మనుషుల్ని పట్టుకుని బానిసలు గా అమ్మే నరరూపరాక్షసులు! అందుకే తమను ఏమాత్రం గాయపరచకుండా జాగ్రత్తగా పట్టుకున్నారు.

"మా అయ్య ఏమయ్యినట్టు? అక్కడ అంతా నిశ్శబ్దంగా మన్నదే!" అన్నాడు కేశవుడు ఆదుర్దాగా.

జయుడు ల్లనిస్పృహగా తలాడిస్తూ, "మీ అయ్యా, ఆ కోయ యువకులూ కూడా మనలాగే ఈ దుర్మార్గులకి దొరికిపోయి ఉంటార్ర," అన్నాడు.

చెట్ల ప్రాంతం నుంచి హఠాత్తుగా పెద్ద చామాటేక వినిపించింది. అందరూ అటుకేసి తలలు తిప్పార్ర. చూస్తుండగానే నలుగురు ఆటవికులు తమ అనుచరులిద్దరిని తలా, కాళ్ళూ పట్టుకుని మోసుకుంటూ అక్కడికి వచ్చార్ర. స్థూలకాయుడు వాళ్ళను చూస్తూనే పెళ్ళుకొరికి, "రెండు చావులా? వీళ్ళ తోటి




వాళ్ళు, ఆ ముగ్గురూ ఏమయ్యార్ర?" అని ప్రశ్నించాడు.

"అయ్యా, వాళ్ళను గాయపరచకుండా పట్టుకుందామని ప్రయత్నిస్తు, ఆ దుర్మార్గులు తమ దగ్గిరమన్న కత్తుల్తో, ఈ ఇద్దర్నీ నరికార్ర, మరిద్దర్ని గాయపరిచార్ర. వాళ్ళు నది ఒడ్డునే పడి పొరిపోతూంటే, మన వాళ్ళు తరుముతూ పరిగెత్తారు," అని చెప్పాడు ఆటవికుల్లో ఒకడు.

స్థూలకాయుడు పట్టరాని కోపంతో గున్న ఏనుగులా నిలువెల్లా వణుకుతూ, "మన వాళ్ళు నలుగురు చస్తు, ఇద్దర్ని పట్టుకున్నా మన్న మాట! అంటే రెండు జీవాలు నష్టం! ఇలా అయితే వ్యాపారం సాగినట్టే ఛీ, శుంఠల్లారా!" అంటూ గంతులేశాడు.

అతడి అనుచరులు కాలుహీతలల వంచుకు వైరుకుని, తరవాత వెల్లిగా



"అయ్యో, ఆ గాయపడ్డ ఇద్దర్ని కూడా మోసుకు పోవాలిగదా, వీళ్ళను కాస్త తోడ రమ్మనమనండి," అంటూ కేశమణీ, జయమల్లునూ పట్టుకున్న వాళ్ళకేసి చూశారు.

ఈ మాటల్తో స్థూలకాయుడు గ్రాటాంలా ఎగిరిపడి, నిప్పులు చెరిగే కళ్ళతో, తమ నౌకర్లకేసి చూస్తూ, "మీరు చేసిన వెధవ పనికి, మరికొందరు తోడు కూడా కావాలా? ఆ గాయపడ్డ పిరికికుంకలు, గుడారం దగ్గిరికి నడిచి రాలేరా?" అని కేకలు పెట్టాడు.

"వాళ్ళు బాగా గాయపడ్డారు. ఒకడి గొంతులో కత్తిదెబ్బ తగిలింది, రెండోవాడికి డొక్కల్లో కత్తిపోటు పడింది. ఇప్పుడో ఇంకాసేపటికో అంటున్నారు..."

నౌకరు మాట పూర్తిచేయకముందే స్థూలకాయుడు కీచుగొంతుతో పెద్దగా అరిచి, "చచ్చినవాళ్ళనూ, చావుబతుకుల్లో ఉన్న వాళ్ళనూ పోషించటానికా నేను వ్యాపారం చేస్తున్నది? ఈ శవాలనూ, ఆ గాయపడ్డ వాళ్ళిద్దర్నీ నదిలోకి విసిరేసి, వేగిరం రండి. ఈ నెత్తురు వాసనకు ఇక్కడికి సింహాల మంద వచ్చినా రావొచ్చు," అన్నాడు.

"ఛీ, నువ్వు మనిషివి కావు నరరూప రాక్షసుడివి! ప్రాణాలతో ఉన్న వాళ్ళను నీటిలోకి తోయిస్తావా?" అంటూ కేశమణి బిగ్గరగా కేకపెట్టి, తన చేతి కట్లను తెంచుకునేందుకు ప్రయత్నించాడు.

కేశమణి ఛీత్కారం వింటూనే స్థూలకాయుడు చిరునవ్వు నవ్వి, "కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఉండేవాడు, నేల మీద చస్తేనేం, నీటిలో చస్తేనేం? పైగా నెత్తురు చూశానో నా హృదయం తల్లడిల్లిపోతుంది. నాది చాలా మెత్తని మనసు. మీకు ఒక్క దెబ్బ తగలకుండా, చిన్నగాయం కాకుండా ఎంత జాగ్రత్తగా పట్టుకున్నానో చూశారు గదా?" అన్నాడు.

ఆ నరరూప రాక్షసుడి మాటలకు ఏమని జవాబు చెప్పాలో కేశవుడికీ, జయమల్లుకూ అంతుపట్టలేదు. తమకేనాడైనా అవకాశం దొరికితే, వాణ్ణి నిలువునా చంపాలని వాళ్ళు నిశ్చయించుకున్నారు. స్థూలకాయుడు తన నౌకర్లను హెచ్చరించి బయలుదేరాడు. ఒక గంట కాలం అడవిలో నడిచిన తరవాత అందరూ, పెద్దపెద్ద గుడారాలున్న ఒక చోటుకు చేరారు.

"వీళ్ళిద్దర్నీ దుంగకు బిగించండి. ఆ తరవాత మీలో ఇద్దరు బయలుదేరి వెళ్ళి, ఆ పారిపోయిన ముగ్గురూ ఏమయ్యారో, వాళ్ళ

వెంటబడ్డవాళ్ళేవు యూ్యరోతెలు సి కురండి,'' అన్నాడు స్థ్గాలకాయు డు . కేశమ్ణ్ణీ, జయు వు ల్లనూ నౌకర్లు ఒక పోడవాటి దు ంగను మత్న కంతల్లో కాళ్ళ పేట్టించి, దానికి అటూ ఇటూ వత్న రంధ్రాల్లో కొయ్య వే కులు దిగకొట్టారు . వాళ్ళిద్దరి కంఠాలకూ ఇనవి పట్టెడలు బిగించి, వాటిని కలు పుతూ ఒక గొలు సు కట్టారు . వాళ్ళిద్దరి పిక్కనా వు రి కొందరు ఇలాంటివాళ్ళే మన్నారు .

''వు నం ఎంత చిక్కులో పిడ్డాం! వు న బతు కు పిశు వతు కంటె హెనం అయ్యి పొయ్యి ందే, కేశవా!'' అన్నాడు జయు వు ల్ల ఎక్కడలేని దిగు లు తో.

''అధైర్యపిడకు వు ల్లా! వు నం పారి పొయ్యే ందు కు అవకాశం చిక్కకపోదు . నా ఆదు ర్దా అల్లా, వూ అయ్య ఏవు యూ్యడ నేదే!'' అన్నాడు కేశమతు .

ఆ పిగలంతా గడిచి చీకటిపిడే లోపిల స్థ్గాలకాయు డు ; కేశమతూ , జయు వు ల్లా మత్న చోటుకు నాలుగైదుసార్లు వచ్చాడు. వాళ్ళ యోగక్షేమాలను గు రించి కన్న తండ్రి కన్న ఎక్కువగా విచారించాడు . తన నౌకర్ల చేత వు ంచి ఆహారం పేట్టించాడు .

''వీళ్ళిద్దర్నీ వు న కన్నబిడ్డల్లాగా చూ సి కో వాలి. వీళ్ళ ఆరు గు రు వు ను షు ల పేట్టు. ఆ వచ్చిన నలు గు రి ధరా, వీళ్ళధరా... ఎంత లేదన్నా నూ రు బంగారు కాసు లు వు ట్టితే తప్పి నాక్కలిగిన నష్టం పి డదు . ఇంతకీ, ఆ పారిపొయ్యి న వు గ్గు రు దు ర్మార్గు లూ , వాళ్ళ వెంటబడిన చవటలూ, వాళ్ళందర్నీ వెతక



పోయిన ఇద్దరు శ్రీమంతులూ ఏమయినట్టు?" అంటూ స్థూలకాయుడు తన నౌకర్ల మీద విరుచుకుపడ్డాడు.

చీకటిపడిన కొద్దిసేపటికి ఏడుస్తూ, మూలుగుతూ స్థూలకాయుడి నౌకర్లు పది మంది గుడారాల దగ్గరకు వచ్చారు. వాళ్ళు చావుబతుకుల మధ్యనున్న తమ అనుచరులిద్దర్ని మోసుకువచ్చారు.

వాళ్ళు రావటం చూస్తూనే స్థూలకాయుడు పెద్ద కొరడా ఒకటి తీసుకుని, రొప్పుతూ, కేకలు పెడుతూ వాళ్ళను సమీపించి, "ఆ ముగ్గురెక్కడ? ఈ ఇద్దరూ ఎందుకు గాయపడ్డారు? వెళ్ళిన వాళ్ళంతా తిరిగి వచ్చినట్టు లేదే!" అంటూ కొరడాతో వాళ్ళను బాదాడు.


ఆ దెబ్బలకు నౌకర్లు లబోదిబోమని, "అయ్యా, ఆ ముగ్గురూ మాలో మరొకణ్ణి చంపి, అరణ్యంలోకి పారిపోయారు. ఆ ముసలివాడు మనిషి కాదు; మనిషిరూపం ఎత్తిన రాక్షసుడు. వాడి కత్తిసాము.... వాడి ధాటీ..." అంటూ పెద్దగా బావురుమన్నారు.

"మీ చచ్చు వెధవలంతా చేరి నన్ను ముంచారు! రెండు జమా, ఆరు ఖర్చూ. ఇలా అయితే ఇక వ్యాపారం సాగినట్టే. ఇప్పుడా ఇద్దరికీ మాటపాతిక బంగారు కాసులొస్తే తప్పి, అసలు గిట్టుబాటు కాదు," అంటూ స్థూలకాయుడు కొరడా గాలిలో తిప్పుతూ కుప్పిగంతులు వేయసాగాడు.

ఆ రాత్రి కేశవుడికీ, జయమల్లుకూ నిద్ర పట్టలేదు. కొయ్యదుంగలో బిగించి ఉన్న కాళ్ళు రెండూ చచ్చు పడిపోయినట్టుగా ఉన్నవి. చుట్టూ ఉన్న అడవిలో పులుల గాండ్రింపులూ, సింహగర్జనలూ వాళ్ళకు హడలు పుట్టించినై. తను బానిస వ్యాపారి చేతిలో చిక్కిపోయాననే దిగులులో కూడా, కేశవుడికి తన తండ్రి అరణ్యంలో ఎక్కడో సురక్షితంగా ఉన్నాడనే సంగతి లోలోపల ఆనందం కలిగించింది.

తెల్లవారుతూనే స్థూలకాయుడు ఇద్దరు వ్యక్తుల్ని వెంట పెట్టుకుని కేశవుడూ, జయమల్లూ ఉన్న చోటుకు వచ్చాడు. అతడి వెంటవున్న వ్యక్తులిద్దరూ విలువయిన మంచి పట్టువస్త్రాలు ధరించి, చెవులకు పెద్దపెద్ద పోగులతో, జరీకండువాలతో, గొప్ప వర్తకుల్లా ఉన్నారు. —(ఇంకావుంది)






బేతాళ
కథలు

చందనపు బొమ్మ

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే వక్షనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, ఆశించిన లక్ష్యం గొప్పదయినప్పుడు దాన్ని పొందాలంటే, నిర్విరామ కృషి, అచంచలమైన దీక్షా కావాలి. నీలో ఈ రెండూ పుష్కలంగా ఉన్నట్టే కనిపిస్తున్నవి. మానవప్రయత్నానికి అదృష్టం కూడా కలిసిరావాలి. అప్పుడే ఆశించినవి సిద్ధిస్తాయి. అయితే, ఒక్కొక్కసారి కృషి ఫలించి, అదృష్టం వరించి ఆశించినదానికన్నా ఎక్కువ పొందే అవకాశం లభించినా, అందుకునే సమయంలో దాన్ని చేజేతులా జార



విద్య చు కునే ప్రిబు ద్ధులా ఉంటార్ర . నీకు తగ్ర హెచ్చరికగా ఉండేంద్రు కు, అలాంటి ఒక య్రు వకుడికథ చెబుతాను, శ్రమ తెలియ్రు కుండా, విన్ర ,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

శ ంగవరం జవీ లోని సాకేతమీు గ్రావు ం లోని ఒక సంపన్న రైతు కొడుకు దిలీపుడు. అతడికి తండ్రి చేసు వ్యవసాయ్రు ం పెట్ల పెద్దగా ఆసిక్తిలేద్రు గానీ, హస్తికళలలో వూ త్రం అత డిది అందెవేసినచేయి. ఒకసారి చూస్తే చాలు; ఎలాంటి కళనైనా నేర్చుకోగల నేర్పరి. బంక వు న్ను, నేలస్రి న్నం అతడి కంటబడ్డావ్రు ంటే చాల్రు . అవి అందమైనపూలకూజాలుగానో, బొవు మ్మలు గానో వూ రిపోతాయ్రు . అతడి చేతికి అందిన వెదురు, నిమిషాల మీద వేణువై మోగుతుంది. ప్రకృతిలోని అందమైనదృశ్యం కంటబడితే చాలు ; దాన్ని చిత్రంగా వు లిచే వరకు అతనికి నిద్రపెట్టద్రు . ఇలా చిత్రం, శిల్పం మొదలైన హస్తికళలను దిలీపుడు ఏకలవ్యుడిలాగా స్వియ్రు ంక షీతో నేర్చాడు .

ఇలా ఉండగా ఆ య్రే డాది శ ంగవరం జవీ ందార్ర కుమార్తెమణిమాల పద్దెనిమిదవ పుట్టిన రోజు వేడ్రు కల్రు ఘనంగా జర్రు గ్రు తాయ్రు నీ, ప్రిజలందర్రూ ఆ వేడ్ర కులకు హాజర్ర కావాలనీ జవీ ందార్ర దండోరా వేయ్రి ంచాడ్ర . సాకేతమీు ప్రజలు జమీందారు కుమార్తెకు ఘనమైన కాన్ర క సివ్రు ర్పించాలనీ, అంద్రు కోసం ఏదైనా కళాఖండాన్ని తయారు చేయ్రు వు నీ దిలీపుణ్ణి కోరార్ర .

చక్కని బహ్రి వు తిగా ఏది ఇస్తే బాగుం టు ందా అని ఆలోచించిన దిలీపుడు , చివరికి ఎర్రచందనంతో సింహాసనం తయూ ర్ర చేసీ ఇద్దావు ని నిర్ణయి ంచాడు . వు ర్ర నాడే ఎర్ర చందనం ద్రు ంగలు తెప్పించబడ్డాయ్రి . సింహా సినం తయారీ మొదలయింది. దాని చేతు లన్ర రాజహింసిల రెక్కల వూ దిరిగా, కాళ్ళ్ర నాట్య భంగివు ల్లోని సాలభంజికల్లా చెక్కాడ్ర . అందమైనలతలనూ, పువ్వులనూ చెక్కాడు. తలభాగంలో రంగ్ర రాళ్ళతో త్రు రాయ్రి ని కూర్చాడ్ర . వ్రు త్తం పిని పై ర్తయ్యా ్యక, మూరెడు చందనం చెక్క మిగిలితే దాంతో ఒక అందమైన అమ్మాయి బొమ్మను చెక్కాడు. చక్కని వ్రు ఖకవళికలతో ఆకర్షణీయ్రు ంగా ఉందా బొవు మ్మ. అది అచ్చం తన ఊహిల్లోని స్రి ందరిగా ర్రూ పుదిద్దు కోవడంతో దిలీపుడు దాన్ని తన కోసివే దాచ్రు కోతలచాడ్ర . బొవు మ్మకు సిన్నటి నేతతో పిట్టంచ్రు జరీచీర కట్టి, నల్ల జలతార్ర దారాలతో పొడవాటి జడ అల్లి జడకుచ్చులు పేట్టి, చిన్న చిన్న నగలు

అలంకరించి, బొమ్మను మట్టి కాశీ సింధూ
రంతో దోసగింజ బొట్టు దిద్దాడు.

సింహాసనాన్నీ, చందనం బొమ్మనూ చూసి గ్రామ ప్రజలు తెగమెచ్చుకున్నారు. ఆ తరవాత, సింహాసనాన్ని శంగవరానికి తరలించుకు వెళ్ళి జమీందారు కుమార్తెకు బహూకరించారు. ఆ సింహాసనంలోని కళను చూసి జమీందారు కుమార్తె మణిమాల పరమానందం చెందింది. దాన్ని తయారు చేసిన కళాకారుణ్ణి చూడాలని ఉన్నదని తండ్రిని కోరింది. ఆయన దిలీపుణ్ణి దివాణానికి పిలిపించాడు. దిలీపుడు తనతోపాటు చందనం బొమ్మను కూడా తీసుకువచ్చాడు. మణిమాలకు ఆ చందనం బొమ్మ మరింతగా నచ్చింది. దానిని తయారు చేసిన అందమైన యువకుడైన దిలీపుడు కూడా నచ్చాడు.


"నాన్నా, ఆ అందాల బొమ్మ నాకు కావాలి!" అన్నది మణిమాల.

"ప్రభు మన్నించాలి. ఈ బొమ్మను నాకోసం సృష్టించుకున్నాను. ఎవరికీ ఇవ్వలేను," అన్నాడు దిలీపుడు నిర్మొహమాటంగా.

"అదెంత ఖరీదైనా ఫరవాలేదు. చెప్పు, ఇస్తాను," అన్నాడు జమీందారు.

"ప్రభూ, ఈ బొమ్మ నా ప్రాణం. దీనిని ఎవరికీ ఇవ్వను," అన్నాడు దిలీపుడు.


"ప్రాణం లేని ఈ కొయ్య బొమ్మ నీకు ప్రాణమా? కావాలంటే ప్రాణమున్న ఈ మణిమాల నీ సొంతమవుతుంది. ఆ బొమ్మను నాకు ఇవ్వు," అన్నది మణిమాల. ఆమెకు దిలీపుడి పట్ల, అతడి కళ పట్ల అభిమానం ఏర్పడింది.



"ఇది నా హృదయంలోని ఊహాసుందరికి ప్రతిరూపం. ఇలాంటి వధువు కోసమే వెదుకుతున్నాను. తమరి కోరిక కాదన్నందుకు మన్నించండి," అన్నాడు దిలీపుడు.

అతడి పట్టుదల చూసి, మొండితనం అని భావించిన మణిమాల అహం దెబ్బతిన్నది. ఆగ్రహాన్ని దిగమింగుకుంటూ తండ్రికేసి బాధగా చూసింది. జమీందారు, కుమార్తె మనోగతాన్ని గ్రహించి, "దిలీపా, నీలోని కళను అభినందిస్తున్నాను. అందుకే ఆరునెలలు గడువిస్తున్నాను. ఈలోపుగా నీ బొమ్మలోని రూపురేఖలున్న వధువు లభిస్తే, సరే! లేకపోతే ఆ బొమ్మను మా కుమార్తెకిచ్చి, ఆమె అభీష్టానుసారం నడుచుకోవాలి. కాదంటే, జమీను నుంచి బహిష్కరిస్తాను," అన్నాడు కోపంగా.

"తమ ఆజ్ఞ," అని వెనుదిరిగిన దిలీపుడు, తన ఊహాసుందరిని వెతుక్కుంటూ ఊరూరూ



"పిలుస్తాను," అంటూ తండ్రికోసం బయటికి పరుగెత్తిందా యువతి.

ఆమె పేరు మంగళ. ఆమె తండ్రి ఆ కోయగూడెంలోని ప్రజలకు మూలికావైద్యం చేస్తుంటాడు. కూతురు వెంట లోపలికి వచ్చిన అతడు, దిలీపుని నాడి పరీక్షించి, "బాబూ, తమరికింకా నీరసం తగ్గలేదు. నాలుగు రోజులు ఇక్కడే ఉండి, విశ్రాంతి తీసుకుని బయలుదేరండి. మా మంగళ మీకు సపర్యలు చేస్తుంది," అన్నాడు.

దిలీపుడు సరేనన్నాడు. విశ్రాంతి తీసుకుంటూన్న ఆ నాలుగు రోజులూ దిలీపుడు మంగళను గమనించసాగాడు.

ఒకరోజు వేటగాడి వలలో చిక్కి ఎలాగో తప్పించుకుని వచ్చిన చిరుతపులి కాలికి బాగా గాయమై రక్తం కారసాగింది. భయంకరంగా మూలుగుతూన్న ఆ పులి దగ్గరికి వెళ్ళి పసరు పూసి కట్టుకట్టింది మంగళ.

"ఆ క్రూరమృగం చంపుతుందన్న భయం లేదా?" అని అడిగాడు దిలీపుడు ఆశ్చర్యంగా.

"ఊహూ," అని తల అడ్డంగా ఊపి, "అది క్రూరమృగమే అయినా ఆకలివేస్తేనే ఎదుటి జీవి మీదికి దాడి చేస్తుంది. ప్రేమగా మన కళ్ళల్లో ప్రేమ కనిపిస్తే, ఏ మృగమూ మనకు హాని చేయదు," అన్నది మంగళ నవ్వుతూ.

మంగళ ఆకులు నూరి ఇస్తూ, పసర్లు పిండుతూ, కషాయాలు కాస్తూ తండ్రికి సాయపడుతుంది. ఇంటి పనులు, వంట పనులు ఒంటి చేత్తో చక్కదిద్దుకుంటుంది. కమ్మని కంఠంతో పాటలు పాడుతుంది. గూడెంలో ఎవరికి ఏ అవసరమైనా నేనున్నా

తిరగసాగాడు. ఎంత వెతికినా అలాంటి అపురూప సౌందర్యవతి కనిపించలేదు. ఒకనాడు నిరాశా, నిస్పృహలతో ఒక అడవిగుండా వెళుతూన్న అతనికి ఆకలి దప్పులు కూడా తోడయ్యాయి. మిట్టమధ్యాహ్న సమయం నట్టడవిలో కళ్ళు తిరిగినట్టయి, స్పృహతప్పి పడిపోయాడు. తిరిగి స్పృహవచ్చేసరికి తానొక గుడిసెలో ఉన్నట్టు దిలీపుడికి అర్థమయింది. తలెత్తి చూశాడు.

చామన ఛాయతో అతి సామాన్యమైన రూపురేఖలు గల ఒక కోయ యువతి, దిలీపుడు కళ్ళు తెరవడంతో, అతనికి మంచి నీళ్ళందించింది. "తమరు నిన్ననగా అడవిలో స్పృహతప్పి పడిపోయారు. ఆ కొండదేవర దయవల్ల తమకు ఇప్పుడే స్పృహవచ్చింది. అడవి నిమ్మరసం, కీరదోస పసరు, తేనెనీళ్ళ ప్రభావం చూపినట్టున్నవి. మా అయ్యను

నంటూ ఆదు కుంటు ంది. నాలు గో రోజున దిలీపిుడు బయు లు దేరు తూ , తన వద్ద మున్న చందనం బొవు ్మన్ను వు ంగళకు ఇస్తూ, "న మ్మా చేసీన వే లు వు రవలేను . బదు లు గా ఈ బొవు ్మను కాను కగా ఇస్తున్నాను , తీసు కో," అన్నాడు .

"వద్దు, ఈ బొమ్మలాంటి అందమైన భార్య తవు కు లభించాలని వు నసారా కోరు కుంటు న్నాను . తవు రు ే వు ంగా ఇల్లు చేరడవే , నాకిచ్చే కాను క," అంటూ చిరు నవ్వుతో బొవు ్మను తిరస్కరించింది వు ంగళ, పిట్టు తేనెనింపిన తోలు సించీని అందిస్తూ.


"ఈ తేనెనే కాదు ; ఇంతకన్నా తియ్య ని వు నసు న్న నిన్నూ నాతో తీసు కుని వెళతాను. నన్ను పేళ్ళాడతావా?" అంటూ వు నసు లోని వూ టను బయు టపేట్టాడు దిలీపుడు .

వు ంగళ సిగ్గుతో తలవంచు కుని నవ్వుతూ లోపిలికి వెళ్ళింది. మరొక వారం రోజుల్లో వు ంగళ తండ్రి ఇద్దరికీ వివాహిం జరిపి, కూతు రు ను దిలీపుడితో సాగనంపాడు .

దిలీపుడు భార్యతో సిహా శృంగవరం వెళ్ళి జమీ ందారు ను దర్శించి, "ప్రభూ , తవు కుమార్తె కోరిన చందనపు బొమ్మను ఆమెకే ఇస్తున్నాను , స్వీకరించండి," అన్నాడు .

"ఎంతధర?" అని అడిగాడు జమీ ందారు .

"ధరకు కాదు ప్రభూ ! దీనిని వీ కువూ ర్తెకు కాను కగా సివు ర్పిస్తున్నాను ," అన్నాడు దిలీపుడు వినయు ంగా. అప్పుడే అక్కడికి వచ్చిన జమీందారు కుమార్తె మణిమాల, "అహా, ఈ కోయు యు వతేనా నీ ఊహా సు ందరి? బొవు ్మలోని లావణ్యం ఇసు వు ంత



కూడా లేని ఈ యు వతి నన్ను వు ంచిన సౌందర్యవతా?" అని తండ్రి కేసీ తిరిగి, "నాన్నా దిలీపుడు ఓడిపోయూ డు . బొవు ్మను కైవసం చేసు కుని, అతన్ని కఠినంగా శిిం చండి," అన్నది.

జమీ ందారు కుమార్తెకేసి మౌనంగా చూ సీ దిలీపుడితో, "దిలీపా, నన్ను ౖవు ంచు . నా కుమార్తె అహింకారానికీ, నా అధికార దర్పా నికీ సిగ్గు పడు తు న్నాను . నీ బొవు ్మకు ధరగా కాదు ; వీ పేళ్ళి కాను కగా ఇదిగో ఈ నూ రు బంగారు నాణాలు నీకు ఇస్తున్నాను . స్వీక రించు ," అన్నాడు .

దిలీపుడు కాను కను పుచ్చుకుని, జమీ ం దారు కు నవు స్కరించి, వు ంగళతో సిహా స్వగ్రావూ నికి బయు లు దేరాడు .

బేతాళు డు ఈ కథ చెప్పి, "రాజా, కేవలం ఒక బొమ్మకోసం మొదట కోరివచ్చిన జమీం

దార్ర కుమార్తెనూ, సంపదలనూ తిరస్కరిం
చిన దిలీపుడు, చివరికి ఏవూ త్రం అందచం
దాలు లేని ఒక కోయ్యు య్యు వతిని కోరి పేళ్ళా
డడం అజ్ఞానం కాదా? సిరే, ఎలాగ్గూ పేళ్ళి
చేసు కున్నాడు గనక, వు ంగళను తీసు కుని
వు రెక్కడికైనా వెళ్ళిపోకుండా, తిరిగి జవీ ం
దార్ర వద్దకే వచ్చి శి˘కు సిద్ధపడడం వు ంద
వు తి స్వభావం కాక వు రేవి టి? ఈ చర్యలను
పరిశీలిస్తే, దిలీపుడిలో కళానైపుణ్యం తప్ప,
విజ్ఞత ఉన్నట్టు కనిపించడం లేదు కదా?
అలాంటి వాణ్ణి జవీ ందార్ర ˘వి ంచవు నడం,
కాను కలిచ్చి సిత్కరించడం వు రీ విడ్డూరం
కాదా? ఈ సిందేహాలకు సివూ ధానం తెలిసీ
కూడా చెప్పక పోయూ వో నీ తల పిగిలిపో
తు ంది,'' అన్నాడు.

దానికి విక్రవూ ర్కు డు, ''దిలీపుడు కేవలం
నిపుణుడైన కళాకార్రు డు వూ త్రవే కాదు;
సిత్యాన్వేషికుడు కూడా. అందమైన రూపం
ఉన్నంత మాత్రాన, వారిలో అందమైన మనసు
ఉండాలన్న నిర్బంధం లేదన్న వాస్తివం, అత
డికి జవీ ందార్ర కుమార్తెను చూ శాక కొంత
అర్థవు య్యు ంది. బాహ్య సౌందర్యం కన్నా,
అంతఃసౌందర్యం ప్రిధానవు న్న సిత్యం వు ంగ
ళను చూ శాక అతనికి పూర్తిగా అవగత
వు య్యు ంది. అసిలు సౌందర్యం అంటే ఏవి టో
తెలిసీవచ్చి, ఆవె నే పేళ్ళాడాడు. ఆప్యాయ త,
అభివూ నం కలిగిన వు నసు వు ందు అహం
కార పూరితమైన బాహ్యసౌందర్యం నిలువ
జాలదని అతడు ప్రిత్య˘ంగా గ్రహించాడు.
ఎదు టివారిని గౌరవించలేని అధికార దర్పం,
స్వార్థం వు ణివూ లలో అతనికి కనిపించాయి.
తను సి ష్టించిన కొయ్య బొవ్మ కూ, తనను
కోరిన వు ణివూ లకూ, వు నసింటూ లేదని
తెలిశాక, దాన్ని ఆమెకే ఇవ్వడానికి సిద్ధపడ్డాడు.
ఇందు లో అజ్ఞానం, అవివేకం అంటూ ఏవీ
లేవూ ఇక అతడు తిరిగి జవీ ందార్ర ను
దర్శించడం అతని నిజాయితీకి దర్పణం.
అందు కే జవీ ందార్ర కు జ్ఞానోదయమై,
దిలీపుణ్ణి ˘వి ంచవు ని చెప్పి, సిత్కరించి
సిగౌరవంగా సాగనంపాడు,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా వౌనభంగం కలగ
గానే, బేతాళు డు శవంతో సిహా మాయమై,
తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : నందిరాజు పద్మలతాజయరాం రచన]





భవననిర్మాణ శిల్పంలో ఓ అద్భుతం!



మొఘలు సామ్రాజ్యం ఉచ్ఛ స్థితిలో ఉన్నప్పుడు దాని సమున్నత శక్తిని చాటి చెబుతూన్న భవనాలలో ముఖ్యమైనది ఆగ్రా కోట. దీనిని షాజహాన్ చక్రవర్తి 1638-48 మధ్య కాలంలో నిర్మించాడు. కుడ్యాలు దృఢమైన ఇసుక రాతితో నిర్మించబడ్డాయి. 70 అడుగుల ఎత్తయిన వెలుపలి గోడ, 30 అడుగుల ఎత్తయిన లోపలి గోడ శత్రువులకు దుర్భేద్యంగా ఉండేవి. రెండు గోడల మధ్య ఉన్న అగడ్తలో మొసళ్ళు; ఖాళీ ప్రదేశంలో భయంకరమైన పులులు తిరుగాడుతూండేవి. దివాన్-ఇ-ఆమ్ దర్బారులో చక్రవర్తి నల్ల చలవరాతి ఆసనంలో కూర్చుని ప్రజలకు దర్శనమిచ్చేవాడు. అంతరంగిక దర్బారు దివాన్-ఇ-ఖాస్ తెల్ల చలవ రాతితో నిర్మించబడింది. 'జాస్మిన్ టవర్'ను చాలావరకు చక్రవర్తి షాజహాన్ సతీమణి ముంతాజ్ మహల్ ఉపయోగించేది. ఆమె మరణించడానికి ముందు అక్కడే తమ పద్నాలుగవ బిడ్డను ప్రసవించింది. షాజహాన్ చక్రవర్తి ఉత్తరోత్తరా అక్కడే ఖైదీగా ఉంచబడ్డాడు. భవనం పైఅంతస్తు నుంచి యమునా నది మీదుగా తాజమహలను చూస్తూ చివరి రోజులు గడిపాడు.



గజ్జెల సవ్వడి

గంగవరం జమీందారు దివాణంలో పని చేస్తున్న జయంతుడు బుద్ధిమంతుడు. మంచి తెలివితేటలు కలవాడు. అందుకే దివాణంలో చేరిన కొద్ది కాలానికే అందరిలో మంచిపేరు సంపాదించాడు.

జయంతుడి తల్లిదండ్రులు అతనికి పదిహేనేళ్ళు వచ్చేవరకు లలితాపురం అనే పల్లెటూళ్ళో ఉండేవారు. ఆ తరవాత గంగవరం వచ్చారు. అయినా, జయంతుడికి స్వగ్రామంలోని బాల్యస్నేహితులతో సంబంధాలు తెగిపోలేదు. అవకాశం కలిగినప్పుడు కలుస్తుండేవాళ్ళు.

సంక్రాంతి పండగ సందర్భంగా కచేరీకి సెలవు ఇవ్వడంతో, ఎప్పటి నుంచో పల్లెకు రమ్మని పిలుస్తున్న బాల్యస్నేహితుల కోరిక మన్నించి, జయంతుడు లలితాపురం బయలుదేరాడు. అతన్ని చూసి అతని స్నేహితులు వూచాంద్రుడు, శివదాసు, కులశేఖరుడు, మనోహరుడు ఎంతో ఆనందించారు. ఆ నలుగురి ఇళ్ళూ పక్కపక్కనే ఉన్నాయి. జయంతుడు అక్కడ నాలుగు రోజులు ఉంటాడు కాబట్టి, ఒక్కొక్క రోజు ఒక్కొక్క స్నేహితుడి ఇంట్లో ఆతిథ్యం స్వీకరించడానికి ఒప్పందం కుదిరింది.

మొదటిరోజు జయంతుడు వూచాంద్రుడి ఇంట్లో బసచేశాడు. భోజనాలు అయ్యాక మిత్రులు నలుగురూ కాస్సేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. చిన్ననాటి ముచ్చట్లను సంతోషంగా గుర్తుచేసుకున్నారు. ఇప్పటి తమ స్థితిగతుల గురించి చెప్పుకున్నారు. ఊరి ప్రజల బాగోగుల గురించి చర్చించుకున్నారు. ఆ తరవాత మిగిలిన ముగ్గురూ తమ ఇళ్ళకు వెళ్ళారు.

రాత్రి పడుకోబోయే ముందు వూచాంద్రుడు ఎంతో భక్తితో ఆంజనేయ దండకం చదవడం గమనించిన జయంతుడు, "దైవభక్తి పెరిగినట్టుంది. సంతోషం!" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

ఎస్. శివనాగేశ్వరరావు

‘‘అదేంకాదు . భయు ం పేరిగింది,’’ అన్నాడు వుూరాం(దు ఢు విచారంగా. ‘‘ఎందు కు?’’ అని అడిగాడు జయు ంతు ఢు .

‘‘అదొక పెద్ద కథ. ఇప్పుడది చెప్పి నీ నిద్ర చెడగొట్టడం నాకిష్టం లేదు . పిదు కో,’’ అన్నాడు వుూరాం(దు ఢు .

జయు ంతు ఢు ఆపేృషు రేం వూ ట్లాడకుండా నిద్రకు ఉపి(కవు ంచాడు .


అర్ధరాత్రి సివు యు ంలో జయు ంతు డికి మెలకువ వచ్చింది. అప్పుడతనికి లీలగా గజ్జెల సివ్వడి వినిపించింది. పిక్కకు తిరిగి చూస్తే, వుూరాం(దు ఢు నిండా దు ప్పిటి కప్పి కుని భయు ంతో వణు కుతూ కనిపించాడు . కొంతసేపయ్యాక గజ్జెల సివ్వడి వినరాలేదు .

తెల్లవారిన తరువాత జయు ంతు ఢు , వుూరాం(దు డితో తాను రాత్రి విన్న గజ్జెల సివ్వడి గు రించి చెప్పాడు .

‘‘నీకూ వినిపించిందన్న మాట. ఏం చెప్ప వు ంటావూ? నెలరోజుల నుంచి ఈ కామినీ పిశాచం ఇటు తిరు గు తు న్నది. ఇల్లు ఖాళీ చేద్దావు ంటే సొంత ఇల్లు కూర్చుంది. ఆ పిశాచం బారిన పిడకుండా ఉండడానికి భూతవైద్యులకూ, తాయెత్తులకూ చాలా ఖర్చు పెట్టాను ,’’ అని వాపోయూ ఢు వుూరాం(దు ఢు .

‘‘ఈ రోజుల్లో దయ్యాలు , పిశాచాలు ఏవు టి?’’ అన్నాడు జయు ంతు ఢు .

‘‘అలా తీసి పారెయ్యకు. ఆ గజ్జెల సవ్వడి వినిపించడం మొదలైనప్పటి నుంచి మా ఇంట్లో అరిష్టాలు మొ దలయ్యాయి ,’’ అన్నాడు వుూరాం(దు ఢు .



‘‘వు రి, ఈ విషయు ం వు నస్సుహితు లతో చర్చించలేకపోయూ వా?’’ అని అడిగాడు జయు ంతు ఢు .

‘‘పిరికివాడినని గేలిచేస్తారని భయు పిడి చెప్పలేదు,’’ అన్నాడు వుూరాం(దు ఢు .

రెండో రోజు జయు ంతు ఢు శివదాసు ఇంట్లో బసిచేశాడు . ఆ రాత్రి కూడా అతనికి గజ్జెల సివ్వడి వినిపించింది. (కితం రాత్రి లీలగా వినిపించిన సివ్వడి, ఈ రాత్రి వు రింత స్పష్టంగా వినిపించింది.

వు రు సటి రోజు జయు ంతు ఢు ఆ విషయు ం శివదాసు వద్ద (పిస్తావించినప్పుడు , ‘‘పెద్దగా వూ ట్లాడకు. ఆ గజ్జెల సివ్వడి గు రించి గు డి పూ జారి దగ్గర చెప్పాను . ఆ గజ్జెల సివ్వడి వు హాలక్ష్మిదనీ, ఆవు వూ ఇంట్లోకి రావాలా, వద్దా అని తటపటాయి స్తున్నదనీ, పూ జారి

చెప్పాడు. ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ప్రిత్యేకపై జలు జరిపిస్తున్నాన్రు ,'' అన్నాఢు శివదాసు .

జయు ంతు ఢు వు రేం వూ ట్లాడలేదు .

''ఈ విషయం మన మిత్రులకు చెప్పకు. అసూ యు పిడగలర్రు ,'' అన్నాఢు శివదాసు ఏదో రహిస్యం చెబుతున్నట్టు.

వ్రూ డోరోజు రాత్రి జయ్రు ంత్రు ఢు కులశేఖ ర్రు డి ఇంట గడిపాఢు . ఆ రోజు రాత్రి గజ్జెల సివ్వడి వు రింత దగ్గరగా వినిపించింది. కుల శేఖర్రు ఢు వే లు కొని ఉండడం గవు నించిన జయు ంతు ఢు , ''ఏదో గజ్జెల సివ్వడి వినిపిస్తు న్నది కదా?'' అన్నాఢు .

''అవున్రు , కొద్ది రోజుల న్రు ంచి నేన్రూ ఆ సివ్వడి వింటున్నాను. మా పెద్దలు చెప్పిన దాన్ని బట్టి, వ్రూ పెరట్లో లంకెబిందెలున్నాయి. అవి బయ్రు ట పిడడానికి ఆరాట పిఢ్రు త్రూ చేు శబ్దవే అది. రహిస్యంగా పేరడంతా తవ్విస్తి న్నాన్రు .అర్రు నా నిధి వూ త్రం దొరకడం లేదు . ఈ విషయం వేరెవ్వరివద్దా అనకు,'' అన్నాడు కులశేఖర్రు ఢు .

ఈ ముగ్గురు మిత్రులు చెప్పేకారణాలు కాకుండా గజ్జెలసివ్వడికి అసిల్రు కారణం వు రేదో ఉంట్రు ందని జయు ంతు ఢు ఆలో చిస్తూ పిఢు కున్నాఢు .

నాలు గోరోజు వు నోహర్రు డి ఇంట్లో గడిపీ సప్పొఢు , ఆ రాత్రి జయ్రు ంత్రు ఢికి గజ్జెలసివ్వడి వు రింత దగ్గరలో వినిపించింది. ఆ సివ్వడి వినగానే, వు నోహర్రు ఢు లేచి పిక్కగదిలోకి వెళ్ళడం జయు ంతు ఢు గవు నించాఢు . కొంత సుపిటికి ఆ సివ్వడి అగిపొర్రు ంది. వు నోహ ర్రు ఢు వచ్చి వు ంచం వీ ద పిఢు కున్నాఢు .

తెల్లవారాక, జయంతుడు తను విన్న గజ్జెల సవ్వడి గురించి మనోహరుడి దగ్గర ప్రస్తావించి, అతడేమి చెబుతాడో అని ఆసక్తిగా చూడసాగాడు.

మనోహరుడు తలవొంచుకుని, "నాకీ మధ్యనే వివాహమైన సంగతి నీకు తెలుసు కదా? నా భార్యకు నిద్రలో నడిచే వ్యాధి ఉంది. నేను నిద్రపోకుండా మెలకువగా ఉండి, ఆమెను కనిపెట్టుకుని కూర్చోవడం కష్టంగా అనిపించి, ఆమె కాళ్ళకు గజ్జెలు కట్టడం అలవాటు చేసుకున్నాను. ఆమె నిద్రలో నడిచినప్పుడు ఆ గజ్జెల సవ్వడికి నాకు మెలుకువ వస్తుంది. వెళ్ళి ఆమెను తీసుకువచ్చి మంచం మీద పడుకోబెడతాను. ఒకసారి అలా పడుకోబెడితే, మరిక లేవదు," అని వివరించాడు.


"మరి, నీ భార్య గజ్జెల సవ్వడి పగటిపూట వినిపించలేదే?" అని అడిగాడు జయంతుడు అనుమానంగా.

"ఆమెకు గజ్జెలు కట్టుకోవడం అసలు ఇష్టం ఉండదు. అందుకే ఆమె నిద్రపోయాక కాళ్ళకు గజ్జెలు కట్టి, ఆమె నిద్రలేవక ముందే తీసేస్తాను. పెళ్ళయి కొత్తకదా? నెమ్మదిగా చెప్పి గజ్జెలు అలవాటు చేయాలనుకుంటున్నాను," అన్నాడు మనోహరుడు.

"బాగుంది. అయినా, ఎన్నాళ్ళని ఇలా అవస్థపడతావు? నీ భార్యను ఒకసారి పట్నం తీసుకురా. మంచి వైద్యుణ్ణి చూసి నిద్రలో నడిచే వ్యాధికి తగిన వైద్యం చేయిద్దాం," అన్నాడు జయంతుడు.

అసలు సంగతి తెలుసుకున్న జయంతుడు, మరునాడు మిగిలిన మిత్రులను కలుసుకున్నప్పుడు సంగతి వివరించి, "మీరు విన్నది కామినీ పిశాచం, మహాలక్ష్మి లంకెబిందెల తాళాల సవ్వడి కాదు. మనోహరుడి భార్య కాలి గజ్జెల సవ్వడి. ఇంకా మూఢనమ్మకాలతో డబ్బు వృథా చేసి, ఆరోగ్యానికీ, మనశ్శాంతికీ దూరం కాకండి," అని సలహా ఇచ్చాడు.

గజ్జెల సవ్వడి అసలు రహస్యం తెలుసుకున్న ముగ్గురు మిత్రులు మొదట తమ అవివేకానికి తలలు వంచుకున్నారు. ఆ తరవాత ఒకరినొకరు చూస్తూ బిగ్గరగా నవ్వుకున్నారు.



చందమామ కబుర్లు

అంతరిక్షగాములకు సినిమా ప్రదర్శన



ఆధునిక సౌకర్యాలున్న విమానాల్లో ఇవాళ ప్రతి సీటుకూ టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. ప్రయాణీకులు తమకు కావలసిన సినిమాలను చూసుకోవచ్చు. ఇటీవల ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)లోని అంతరిక్షగాములు 'హారీ పాటర్' సినిమా చూడడానికి ఆసక్తి కనబరచారు. వారిని ఉత్సాహపరచడానికి 'నాసా' 'హారీ పాటర్ అండ్ ది గాబ్లెట్ ఆఫ్ ఫైర్'ను ప్రదర్శించింది. భూమికి 354కి.మీ. దూరంలోని కక్ష్యలో ఐఎస్ఎస్ పరిభ్రమిస్తోందన్న సంగతి గుర్తుంచుకున్నప్పుడు ఇది ఎంతైనా ఆశ్చర్యం కలిగిస్తుంది. అసాధ్యమన్నది లేదనిపిస్తుంది కదూ!

భారతీయ మహిళా అంతరిక్షగామి!



ముప్ఫై అయిదు సం.ల వయస్సు గల ఎస్. వనజా శివస్సుబ్రహ్మణ్యం మలేసియాలో స్థిరపడిన భారతీయ సంతతికి చెందిన మహిళా ఇంజినీర్. వచ్చే సంవత్సరం ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్ళిరావడానికి ఎంపికైన నలుగురు అభ్యర్థులలో వనజ ఒకరు. మరి ముగ్గురు పురుష అభ్యర్థులతో పాటు ఆమె ప్రస్తుతం రష్యన్ స్పేస్ ఏజెన్సీలో జరిగే వైద్య, సంకేతిక పరీక్షల కోసం మాస్కోకు వెళుతున్నది.

న్యూట్రిన్ క్విజ్ - 3



1. మన దేశంలోని ఏకైక వజ్రాలగని ఏ రాష్ట్రంలో ఉన్నది?
   ఎ. మహారాష్ట్ర   బి. మధ్యప్రదేశ్
   సీ. రాజస్థాన్   డి. కర్ణాటక

2. ఈ నదులలో ఏది అరేబియా సముద్రంలో సంగమిస్తున్నది?
   ఎ. నర్మద   బి. గోదావరి
   సీ. కృష్ణ   డి. కావేరి

(సమాధానాలు 63వ పేజీలో)






గుండ్రాయి కథ

విజయ పురికి విద్యానందస్వామి విచ్చేశారు. ఆ రోజు సాయంకాలం ఆయన పట్టణ ప్రజల నుద్దేశించి ప్రసంగించనున్నారు. చక్కగా అలంకరించబడిన వేదికకు ఎడమవైపున ఒక ప్రత్యేక ఆసనం వేయ బడింది. విద్యానంద స్వామి కి తన భవనంలో ఆతిథ్యమి వ్వడమే కాకుండా, ఆయ న ఉపన్యాసం ఏర్పాటు చేయ డానికి ధనసహాయం చేసినజమీ ందారు జగపతిరాయు డి కోసం ఆ ప్రత్యేక ఆసనం వేయ బడింది. అయి తే, జగపతిరాయు డు ఆ ఆసనంలో కూర్చోకుండా వేదికకు ఎదు రు గా సా మా న్య ప్రజలు కూర్చున్న చోటికి వెళ్ళి కూర్చున్నాడు.

దీనిని గమ నించిన విద్యానందస్వామి, ఎంతో సంతోషించి, ''మా నవుడికి ఉండవల సిన ఉత్తమ గుణాలలో వినయం ప్రధానమై నది. అది ఉంటే ఓర్పు, సహనంలాంటి తక్కిన సు గు ణాలు వాటంతట అవే అలవడ తాయి. మా నవుడు సంప్రాప్తిం చే సిరిసంప దలు, భవనాలు, భార్యా పిల్లలు ఇలా సర్వం పూ ర్వజన్మ సు కృ తాల ఫలితాలని పెద్దలు చెబుతారు. అలా అని వాటినే నమ్ముకుని ఏ పనీ చేయ కుండా కూర్చోవడం వివేకంకాదు. ఇహపర సౌఖ్యాల సాధనకు నిరంతర ప్రయ త్నం కావాలి. అన్నిటికీ మి ంచి భగవత్ కృ ప ఉండాలి. అప్పుడే అను కున్నది సాధించ గలం. అంతవరకు ఓర్పు, సహనం పాటిం చాలి. ఈ రెండింటికీ ఆధారమైనది వినయ ం. మా నవుడు ఏ స్థితిలో ఉన్నప్పటికీ, ఒడిదు డు కులు ఎన్ని ఎదు రైనా వినయ ం తప్పక పాటించాలి. మి డిసిపాటు పనికిరాదు. ఇందు కు ఉదాహర ణగా ఒక గు ండ్రాయి కథ చెబుతాను, వినండి,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

గోదావరి నదీ తీరానగల సుందరమైన ప్రాంతాల్లో మా మి డి, పనస, కొబ్బరి, అరటి వంటి రకరకాల ఫలవ ృక్షాలు ఉన్నాయి. ఒకసారి గోదావరికి వరదలు వచ్చాయి. ఆ వరదల్లో ఉ రదతో పాటు పెరు గు తున్న కొండల

డా. వాడవల్లి చక్రపాణిరావు



ను ంచి కొన్ని బండరాళ్ళు కూడా కొట్టుకు వచ్చాయి. అలా కొట్టుకువచ్చిన రాళ్ళలో ఒక గు ండ్రటి రాయి, నది ప్రక్కనే వున్న కొబ్బరి చెట్ల వు ధ్యకు వచ్చి నిలిచి పోయి ంది. గు ండ్రంగా, అందంగా నిగనిగలాడు తు న్న ఆ రాయి, కొబ్బరి చెట్ల వేళ్ళకు తగులుకుని కదలలేకపోయి ంది. క్రవు ంగా వరద ప్రవాహం తగ్గింది. కొబ్బరిచెట్టు మీదవున్న కాయలు సూ ర్యుని కాంతికి నిగనిగా మెరుస్తున్న రాయి ని చూ సీ ఆశ్చర్యపోయా యి.

ఒక పింధు కొబ్బరికాయ రాయి ని, "ఏయ్ ! ఎవర్ నువ్వా? ఎక్కడి ను ంచి వస్తున్నావు? ఇక్కడనిలచి పోయా వేం?" అంటూ గద్దిస్తూ ప్రశ్నించింది.

రాయి ఉలకలేదు, పిలకలేదు. అప్పుడు వు రోచెట్టు మీదవున్నపండుకొబ్బరి హేళనగా, "దీని కథ నాకు తెలు సు! ఈ నది కొండల్లో పుట్టి దిగు వకు ప్రవహిస్తు ంటు ంది. ఆ ప్రవాహ వేగానికి కొండరాళ్ళు చిన్న చిన్న వు క్కలవు తాయి. వాటిలో ఇదొకటి. ప్రవాహవేగానికి దొర్లు కుంటూ, దొర్లుకుంటూ దెబ్బలు తినీ తినీ ఇలా గు ండ్రాయి గా వూ రింది. పాపం! మొన్నటి వరదలకు వు న వు ధ్యకు వచ్చి చిక్కుకుని ఆగి పోయి ందిగానీ, లేకపోతే ఇంకా ఇంకా దెబ్బలు తింటూ ఇసుకరేణువు లు గా వూ రి, ఈ పాటికి సవు ద్రంలోకి చేరి పోయేది," అన్నది.

"అయ్యో పాపం! అయి నా, ఓ గు ండ్రాయీ! సహనానికి కూడా ఒక హద్దుంటూ వుండాలి గదా! వే వు చూ డు, ఆత్మాభివూ నంతో ఆకాశాన్ని అందు కున్నంత ఎత్తులో ఎలా ఆనంది స్తున్నామో!" అన్నది వు రొక పింధు కొబ్బరి.

గు ండ్రాయి ఏమీ మా ట్లాడలేదు . కొంత కాలం గడిచింది.

నదికి సమీ పానగల గ్రామ ంలోని శివాల య ంలో పూ జారి, ఒక పళ్ళెంలో కొబ్బరి కాయ , పువ్వులు అగరు వత్తులు దేముని ము ందు పెట్టి పూ జ చేస్తున్నాడు . కొబ్బరి కాయ తన మూ డు కళ్ళూ తెరిచి దేముడికేసి చూ సింది. ఎత్తయి న పీఠంపైనిగనిగలాడు తు న్న నల్లని గుండ్రాయి. వెంటనే దానికి, గోదావరి తీరాన తానుండిన చెట్టు వేళ్ళకు తగు లు కొని నిలిచిపోయి న గు ండ్రాయి గు ర్తుకు వచ్చింది. "ఓహో! అదే ఇదా?" అను కుంటూ ండగానే, గు ండ్రాయి , కొబ్బరి కాయ తో, "ఏం, మి త్రమా ! ఆనాటి నీ ఉన్నత స్థితి, స్వాభిమా నం ఇప్పుడేమ య్యా యి ? ఓర్పుకు హద్దు లు ఉండాలనీ, నాకలాంటి హద్దు లు తెలియ క, స్వాభిమా నం లేక అవ మా నాలు పడీ పడీ, పతనమై పోయాననీ, ఆనాడు జాలిపడ్డావుకదూ . ఇప్పుడు నీ పరిస్థితి ఏమి టి?" అన్నది.

అంతలో పూజారి గంటలు మోగుతూం డగా కొబ్బరికాయ చేతిలోకి తీసు కుని కత్తితో పేడీ పెడీ మని కొడుతూ, రెండు చెక్కలు చేసి, ఆ నీళ్ళతో శివలింగాన్ని అభిషేకించటానికి ప్రియ త్నిస్తుండగా కొబ్బరికాయ , "మి త్రమా ! నన్ను మ న్నించు . ఆనాడు చెట్టుపై ఉన్నత స్థాయి లో ఉండగా, కన్నూమి న్నూకానక నిన్ను అధిక్షేపించాను . అందు కు ఇప్పుడీ విధంగా నీకు నన్ను నేను సమ ర్పించు కుంటు న్నాను . నువ్వు నాకంటే ఉన్నతమైన కొండల్లో పుట్టి, పవిత్రమైన గోదావరిలో ఉంటూ , ఒరిపిడి పెట్టబడి, పూ జార్హతను పొందావు. ఓర్పును మి ంచిన దైవగుణం లేదని నిరూపించావు," అన్నది.

ఆ తర్వాత శివుడికిసమ ర్పించబడిన కొబ్బరి కాయ కూడా పవిత్రతను పొంది, ఆలయా నికి వచ్చిన భక్తులకు ప్రసాదంగా పంచ బడింది.

ఇంత వరకు చెప్పిన విద్యానందస్వామి, "నదీ ప్రవాహంలో చిక్కుకున్న గు ండ్రాయి కి లాగే మ ను షు లకు జీవితంలో ఆటు పోట్లు తప్పవు. అన్నిటినీ ఓర్పుతో భరిస్తూ సన్మా ర్గంలో నడిచే మా నవుడే ఉన్నత స్థితిని అందు కో గలడు ," అని కథను పూ ర్తి చేశాడు .



సాహితీ కదంబం

పెంపుడు కొడుకు

సిరిపురంలో ఉంటున్న విశ్వనాథం తను చేసే ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించేవాడు. విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధిస్తూ, క్రమశిక్షణను నేర్పేవాడు. అందువల్ల విశ్వనాథం అంటే పిల్లలకూ, తల్లిదండ్రులకూ ఎంతో గౌరవాదరాలు ఉండేవి.

విశ్వనాథం భార్య విశాలాక్షి అనుకూలవతి అయిన ఇల్లాలు. భర్తకు అన్ని విధాలా సహకరిస్తూ, ఒక్కగానొక్క కొడుకు చైతన్యను గారాబంగా పెంచి పెద్దచేసింది.

చైతన్య గ్రామంలో పాఠశాల చదువు ముగిసేదాకా పూర్తి చేసి, పట్నం వెళ్ళి పైచదువులు చదువుకుని అక్కడే ఉండి ఉద్యోగం చూసుకున్నాడు. అక్కడొక అమ్మాయిని చూసి ఇష్టపడి తల్లిదండ్రుల అనుమతి లేకుండానే పెళ్ళి చేసుకున్నాడు. ఇది విశ్వనాథానికి తీరని ఆవేదన కలిగించింది. "మనతో మాట మాత్రమైనా చెప్పకుండా ఎంత పనిచేశాడు చూశావా మన చైతన్య? మనతో చెబితే వాడి కోర్కెను కాదంటామా?" అంటూ భార్యతో వాపోయాడాయన.

"చెప్పి ఉంటే బావుండేది. అయినా చెప్పలేదు. ఏం చేద్దాం. మన ప్రాప్తం అంత. వాడు బావుంటే చాలు. కాలం మారిపోయింది, పోనిద్దురూ," అని భర్తను ఓదార్చింది విశాలాక్షి.

ఆ సంవత్సరం వేసవి సెలవుల్లో విశ్వనాథం భార్యతో కలిసి తీర్థయాత్రకు బయలుదేరి వెళ్ళి, కొన్ని రోజులు శ్రీశైలంలో గడిపాడు. ఆయన ఒక నాడు దైవదర్శనం చేసుకుని ఆలయం ముందు కూర్చుని ఉండగా, ఒక పదేళ్ళ కుర్రాడు బిచ్చమెత్తుతూ కనిపించాడు.

"ఏం నాయనా, చదువుకోవలసిన ప్రాయంలో ఇలా బిచ్చమెత్తుకుంటున్నావేమిటి? నీ తల్లిదండ్రులు ఏం చేస్తుంటారు?" అని అడిగాడు విశ్వనాథం.



"ఆర్నెల్ల క్రితం ఒక పడవ ప్రమాదంలో మా అమ్మానాన్న చనిపోయారు. నిరుపేదలం. నేనూ, మా అవిటి తాతయ్యా బిచ్చమెత్తుకుంటేనే, ఆకలికింత తినగలిగేది," అన్నాడు కుర్రాడు దీనంగా.

విశ్వనాథం కుర్రాణ్ణి ఆప్యాయంగా దగ్గరికి పిలిచి, "నీ పేరేంటి, బాబూ," అని అడిగాడు. "మల్లేశం," అన్నాడు కుర్రాడు. "నేను చదివిస్తే చదువుతావా?" అని అడిగాడు విశ్వనాథం. "చదు

వుకుంటాను. మరి, మా తాతయ్య సంగతేమిటి?'' అన్నాడు మల్లేశం. "అతడికి మూడు పూటలా తిండి పెట్టే బాధ్యత నాది. నువ్వు చదువుకుంటావా మల్లేశం?'' అన్నాడు విశ్వనాథం. మల్లేశం సంతోషంగా తల ఊపాడు.

ఆ తరవాత విశ్వనాథం చెప్పిన మాటకు భార్య ఆనందంతో అంగీకరించింది. మల్లేశం వాళ్ళతో పాటు సిరిపురం చేరి చక్కగా చదువుకోసాగాడు.



కాలం వేగంగా గడిచిపోయింది. మరో పదేళ్ళలో మల్లేశం బాగా చదివి చేతికి అంది వచ్చాడు. మల్లేశం తాత కన్నుమూశాడు. వృద్ధుడైపోయిన విశ్వనాథం కూడా ఒకనాడు ప్రశాంతంగా అంతిమ శ్వాస విడిచాడు. విశాలా°, మల్లేశంతో పాటు ఊరు ఊరంతా విషాదంలో మునిగిపోయింది. విశ్వనాథం ఏకైక కుమారుడు చైతన్య, ఉద్యోగరీత్యా వేరొక దూర ప్రాంతంలో ఉండడంతో, తండ్రి మరణించినప్పుడు కూడా రాలేకపోయాడు. మల్లేశం చేతుల మీదుగానే విశ్వనాథం అంత్యక్రియలు జరిగిపోయాయి.

చైతన్య రెండు వారాల తరవాత సిరిపురం వచ్చాడు. తండ్రి తన ఆస్తిపాస్తులను మల్లేశం పేర రాసివెళ్ళాడని తెలిసి ఆగ్రహం చెందాడు. ఆ విషయంగా తల్లిని నిలదీయాలని ఆవేశంగా ఇంటిని సమీపించిన చైతన్యకు లోపలి నుంచి ఏవో మాటలు వినిపించడంతో వాకిట్లోనే ఆగిపోయాడు.

"గురువుగారు అందించిన విద్యతో నేను నా జీవనోపాధిని వెతుక్కోగలను. ఇన్నాళ్ళు నాకు అన్నం పెట్టి కాపాడిన మిమ్మల్ని ఇక మీదట కంటిపాపలా కాపాడుకోవడం నా బాధ్యత. గురువుగారిచ్చిన ఆస్తిని మాత్రం, మీ కుమారుడికే అప్పగిస్తాను. అందుకు మీరు అనుమతించాలి,'' అంటున్నాడు మల్లేశం.

ఆ మాట విని అతడి మంచి మనసును అర్థం చేసుకున్న చైతన్య లోపలికివచ్చి మల్లేశం చేతులు పట్టుకుని, "నువ్వు సోదర సమానుడివి. కన్నంత మాత్రాన కొడుకు కాడు; పెంచుకున్న వాడు కూడా కన్న బిడ్డను తీసిపోడని నువ్వు నిరూపించావు. తండ్రిగారిచ్చిన ఆస్తిని నువ్వే ఉంచుకో. పట్నం రావడానికి అమ్మ సుముఖత చూపడం లేదు గనక, ఆమెను నువ్వే తల్లిలా చూసుకోవాలి,'' అన్నాడు.

విశాలా° అన్నాళ్ళు ఉన్న ఊరు వదిలి వెళ్ళకుండా, మల్లేశం వద్దే ఉంటూ శేషజీవితాన్ని ప్రశాంతంగా గడిపింది. మల్లేశం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. తను చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, కన్నబిడ్డ కన్నా పెంపుడు కొడుకే నయమని అందరి ప్రశంసలకూ పాత్రుడయ్యాడు.

– మాకాటి ప్రవీణ
పొదలకూరు, నెల్లూరు జిల్లా – 524 345

చందమామ క్విజ్ - 11

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు
రాసిన ఒకరికి బహుమతి
రూ. 250లు.*

ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి–డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివిన జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్టయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

<u>మీరు చేయవలసిందేమంటే</u>: 1. సమాధానాలు రాయండి. 2. మీ పేరు, వయసు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పాల్గొనాలి. 4. చందాదారులు అయితే, ఆ నంబర్ రాయండి. 5. కవరు మీద చందమామ క్విజ్-11 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపించండి. 6. డిసెంబర్ నెలాఖరు లోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 7. ఫిబ్రవరి 2007 నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. ''బుద్ధిమంతులైనవారు, తప్పుచేసినప్పుడు దండించిన వారిపై ఎన్నడూ ఆగ్రహం చెందరు, కృతజ్ఞత చూపిస్తారు,'' అన్న శిల్పాచార్యుడి మాట విని ఒక రాజు తన తప్పును సరిదిద్దుకున్నాడు. ఆ రాజు ఎవరు? ఏ కథలో వస్తాడు?
2. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటాం?
3. సిద్ధార్థుడు కఠోర తపోదీక్షలో ఉండగా నిండు చూలాలుగా ఉన్న ఒక గోపికాంత తనకు కుమారుడు కలిగితే మళ్ళీ దర్శిస్తానని మొక్కుకుంది. ఆమె పేరేమిటి?
4. మంచిచెడ్డలను నిర్ణయించేది ప్రధానంగా మనసులోని ఉద్దేశమే తప్ప, చేసిన పని మాత్రమే కాదనే ధర్మసూక్ష్మాన్ని తెలియజేసే బేతాళకథ ఏది?
5. తరతరాలుగా వస్తున్నది అన్న ఒకే కారణం చూపి కొన్ని శాసనాలను గుడ్డిగా అమలు చేయడం వల్ల అనర్థాలు వాటిల్లక తప్పవని హెచ్చరించే కథ ఏది?

6. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?



గుజరాత్ జానపద కథ

సేవారామ్ అదృష్టం!

సేవారావు అనే ప్ర రకుడు చాలాబదవాడు. ఎంత కష్టపడినప్పటికీ పై ట గడవడమే కష్టంగా ఉండేది. ఏరోజు సింపాదన ఆ రోజుకు బొటాబొటిగా సిరిపోతూ ఉండేది. ఒక్కొక్క రోజు బియ్యం కొనడానికి కూడా డబ్బులు చాలేవి కామూఅలాంటి రోజుల్లో అతడి భార్య శివానీ, "పిట్టింట ఎంతో గారాబంగా, ఎలాంటి కొరతా లేకుండా పేరిగిన నేను, ఈ చేతగాని దద్దమ్మను కట్టుకోవడంవల్ల తిండికీ, బట్టకూ కూడా కరువై పోయింది కదా," అని వాపోయే ది.

ఒకనాటి సాయ్రంకాలంసావారావు దమ్మిడీ సింపాదన కూడా లేకుండా వట్టి చేతులతో ఇంటికి తిరిగివచ్చాడు. భార్య నోట చీవాట్లు తింటూ పిడుకున్నాడు. అయితే ఎంతసేపటికీ నిద్ర పిట్టలేదు. తెల్లవారాక ఏం చేయ్యడమా అని తీవ్రంగా ఆలోచియాడు. వేకువ జామునే లేచి, స్నానం చేసీ కత్తి, కత్తెర, దువ్వెనలు, అద్దం, తలనూనెలు ఉన్న తన పెట్టెను తీసుకుని ఇంటి నుంచి వెలుపలికి వచ్చాడు. భార్యను కేక వేసీ పీలిచి, "కావలసీనంత డబ్బు సింపాయించిన తరవాతే తిరిగి వస్తాను," అని చెప్పి చకచకా వెళ్ళి పోయాడు.

గృహంలోకి వచ్చిన అతడి భార్య శివానీ భర్త కేసీ ఆశ్చర్యంగా చూస్తూ నిలబడింది గానీ, అతన్ని వెనక్కు పీలవలేదు. రోజూ క్షౌరం, చేయించుకునే ధనికులెవరూ ఆ గ్రామంలో లేరు. క్షౌరం చేయించుకున్నా డబ్బులు తరవాత ఇస్తామని చెప్పే పేదలే ఆ గ్రామంలో ఎక్కువ. అందుకే సేవారావు నిరుపేద ప్ర రకుడు గానే కాలం గడుపుతున్నాడు.

సేవారావు పిట్నంకేసీ వేగంగా నడుసాగాడు. బాగా అలిసిపోయినప్పుడు చెట్ల కింద నీడలో





విశ్రాంతి తీసుకుంటూ; అలా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, అటువైపు వచ్చే బాటసారులెవరైనా "వరం చేయమని అడిగితే బాగుణ్ణు కదా అన్న ఆశతో ఎదురు చూస్తూ పయనం సాగించాడు. అయితే, ఏ ఒక్కరూ రాలేదు. చీకటి పడుతూండగా బాగా అలిసిపోయి ఒక ఎత్తయిన చెట్టుకింద పడుకుని అలాగే నిద్రపోయాడు.

ఆ చెట్టు మీద ఒక దయ్యం ఉంటున్నది. సుబ్బారావు గురక విని, మంచి ఆహారం దొరికిందన్న ఉత్సాహంతో ఒక్క ఉరుకున కిందికి దూకింది. వాణ్ణి చంపిడానికి ముందు హడల గొట్టాలని నిర్ణయించి, వాడి భుజాలు పట్టుకుని ఊపింది. సేవారామ్ మెల్లగా కళ్ళు తెరిచాడు. దయ్యం తన ముఖం భయంకరంగా కనిపించేలా నానా వంకర్లు తిప్పుతూ, "నిన్ను నేను మింగేస్తాను. మానవా!" అన్నది రెండు చేతులతో గొంతు పట్టుకోబోతూ.

బాగా అలిసిపోయి నిద్రమత్తులో ఉన్న సుబ్బారావు తను ఎలాచచ్చినా ఫిరువాలేదను కున్నాడు. దయ్యం మింగినా మింగనీ అను కుంటూ హఠాత్తుగా భార్య జ్ఞాపకం రావడంతో, "పాపిం శివానీ నేను లేకపోతే ఎలా బతుకుతుంది? కనీసం ఆమె కోసమైనా జీవించి తీరాలి," అనుకుని, "ఏమిటీ చిలిపి చేష్ట?" అంటూ, "వెళ్ళిపో!" అన్నట్టు చేయి ఊపాడు. అయితే దయ్యం అక్కడి నుంచి కదలలేదు. "నేను కిందటిసారి పట్టుకున్న దయ్యాన్ని చూడాలను కుంటున్నావా?" అంటూ సుబ్బారావు, తలకింద పెట్టుకున్న

పెట్టెను తెరిచి, అందులోంచి చిన్న అద్దాన్ని వెలికి తీసి, ''దీనిలోకి చూ డు,'' అంటూ దాని ముందు ఉంచి, ''ఇలాంటివి నా పెట్టెలో ఇంకా కొన్ని ఉన్నాయి,'' అన్నాడు.

అద్దంలో తన మొహం చూ సి, దయ్యం హడలి పోయి కీచు మంటూ అరిచింది. ''అయ్యో, ఆ భయంకరమైన దయ్యంతో కలిపి, నన్ను కూడా పెట్టెలో బంధించకు!'' అంటూ ుబవారావు చేతు లు పట్టుకోవడానికి ప్రయ త్నిస్తూ బతిమ లాడసాగింది.

''అలా అయి తే, న మ్మా తెల్లవారే సరికి నాకు మ ణు లు, మా ణిక్యాలు తెచ్చి ఇవ్వాలి! సరేనా?'' అని గద్దించాడు ుబవారావు ద ర్ప మైన కంఠ స్వరంతో.

మ రు క్షణమే దయ్యం మా య మై పోయిందిు బవారావు అద్దాన్ని పెట్టెలో పెట్టి, కోడికూత వినిపించేంతవరకు కాచు క్కూర్చో వాలని నిర్ణయి ంచాడు. అయి తే, మ రికొంత ుపటికల్లా దయ్యం తిరిగి రావడం చూ సి అతడు ఆశ్చర్యపోయా డు. దయ్యం ఒక చిన్న మూ టను తెచ్చిు బవారావు ముందు పడవే సింది. అందులో తళతళ మెరిసే మణులు, మా ణిక్యాలు కనిపించాయి.

''సరే, ఇప్పటికి నిన్ను వదిలి పెడు తు న్నాను. పట్నం వెళ్ళి సాయ ంకాలానికి తిరిగివస్తాను,'' అంటూ ుబవారావు అక్కడి ను ంచి బయ లు దేరి పట్నం కేసి నడవ సాగాడు. తన వద్ద ఉన్న కొన్ని మ ణు లను అమ్మి డబ్బుగా మా ర్చుకోవాలను కున్నాడు. కొంత దూ రం నడిచాక అతడికొక ఆలోచన కలిగింది. మ ణు లను అమ్మకుండా తాకట్టు పెడితే, ఆ తరవాత విడిపించు కోవచ్చుకదా అను కున్నాడు. వడ్డీ వ్యాపారి దగ్గరికి వెళ్ళి, తనవద్ద ఉన్న విలువైన మణులను కొన్నిటిని తాకట్టు పెట్టుకుని, కొంత మొత్తం ఇస్తే, ఒక నెల తరవాత వచ్చి, అసలూ, వడ్డీ చెల్లించి తన మ ణు లు విడిపించుకోగలనని చెప్పాడు. వడ్డీ వ్యాపారి మ ణు లను పరిశీలించి చూ సి, నాణ్య మైనవే అని నిర్ధారించు కునిుబవారావు కు అడిగిన డబ్బు ఇచ్చి పంపాడు.

ుబవారావు బాగా ఆకలిగా ఉండడంతో భోజనశాలకు వెళ్ళి తృప్తిగా భోజనం చేసి, ఖాళీగా ఉన్న ఒక ఇంటి అరు గ మీ ద నడు ం వాల్చాడు. చాలాుపిాఅదమ రచి నిద్ర పోయా డు. పొద్దు వాలు తూ ండగా లేచి, ఉత్సా





హింగా దయ్యం ఉన్న చెట్టు కేసీ నడిచి, చీకటి పడ్త తూం డగా అక్కడికి చేర్రు కున్నాడు.

తన పెట్టెను తలకడగా పెట్టుకుని నిన్న లాగే పడు కున్నాడేగాని, ఏ క్షణంలోనైనా దయ్యం రావచ్చు గనక నిద్రపోకుండా కాచు కున్నాడు.

అప్పటికే చెట్టు మీది దయ్యం, దాపుల వు రొక చెట్టు మీద ఉన్న దయ్యం స్నేహితు డితో రాత్రి జరిగినదంతా చెప్పింది. రెండు దయ్యాలు కలిసీ,సుబ్బారావు కిచ్చిన వు ణు లన్ను తిరిగి రాబట్టుకోవాలనీ, తవు లాంటి భయం కర దయ్యాలను దాచి పెట్టిన పెట్టెను దొంగిలించాలనీ పథకం వేశాయి. అర్ధరాత్రి పవు య ంలోరెండు దయ్యాలూ చెట్టు దిగి వచ్చి,సుబ్బారావు నిద్రపోతున్నాడా, లేదా అని మెల్లగా పరీ ించి చూ శాయి. అతడికి తెలియ కుండా అతడి తలకింది పెట్టెను ఎత్తుకెళ్ళడా నికి వీలవుతు ందా అని పరిశీలించి చూ డ సాగాయి.

సుబ్బారావు మే లు కునే ఉన్నప్పటికీ, నిద్ర పోతు న్నట్టు నటించసాగాడు. ఆ దయ్యా లు రెండూ కలిసీ, అతడి తలకింది సించీని మెల్లగా లాగాయి. కొంత లాగేంతవరకు, కదలకుండా ఉన్నసుబ్బారావు, వు ర ఁ ఇవే బంతిలా ఎగిరి లేచి, పెట్టె తెరిచి అందు లోని కత్తెరనూ, అద్దాన్నీ వెలుపలికి తీశాడు. ఒక చేతిలో కత్తెరనూ, రెండవ చేతిలో అద్దాన్నీ పట్టు కున్నాడు. కత్తెరను రెండు దయ్యాల కేసీ గు రిచేసీ, వేళ్ళతో కత్తెరను వేగంగా కదిలిస్తూ వింత శబ్దాన్ని పుట్టించ సాగాడు. అదే సవు యం లో అద్దాన్ని కూడా వాటికేసీ చూ పాడు. దయ్యా లు కత్తెరకు భయపడ్డాయో, అద్దానికి ఎక్కువ భయపడ్డాయో తెలియదుగాని, రెండూ వేగంగా కదలడం చూ డడంతో దయ్యా లు రెండూ హడలిపోయి, చెట్టెక్క డానికి ప్రయ త్నించసాగాయి. దాన్ని గవు నిం చినసుబ్బారావు, ''కదలకండి. ఇప్పుడు మీ ఇద్దరిలో ఎవరో ఒకరు వెళ్ళి, బంగారు నాణాలు నాకు తెచ్చి ఇవ్వాలి. తెల్లవారే సరికి రాక పోయా రో, రెండో దయ్యం ఆ పెట్టెలోని భయా నక ప్రాణు లతో కలిసీపోక తప్పదు!'' అని హెచ్చరించాడు.

ఇప్పుడు పిరికెత్తడం రెండవ దయ్యం వంతయ్యింది. ఘువారావు లోలోపల నవ్వుకున్నాడు. అయితే, చేతుల్లోని కత్తెరనూ, అద్దాన్నీ కదిలిస్తూనే ఉన్నాడు. మొదటి దయ్యం దీనంగా నిలబడుకుని, తన మిత్రుడు ఎప్పుడు వస్తాడా, చెట్టు మీదికి ఎప్పుడు వెళ్ళిపోదామా అని భయం భయంగా ఎదురు చూడసాగింది.

రెండవ దయ్యం తెల్లవారే జామున వచ్చి, తనతో తెచ్చిన బంగారు నాణాల సించీని ఘువారావుకు ఇచ్చింది. అతడు దానిని వెంటనే తన సించీలో పెట్టుకుని, చేతిలోని కత్తెరను అదే వేగంతో కదిలిస్తూ, "ఇప్పుడిప్పుడే తెల్లవారుతున్నది. నేను పట్నం వెళ్ళి సాయంకాలం తిరిగి వస్తాను. మీరిద్దరూ బుద్ధిగా నడుచుకున్నట్టయితే, ఆ సించీలోని ప్రాణులను వదిలి పెడతాను," అన్నాడు.


ఆ తరవాత కత్తెరను, అద్దాన్ని సించీలో పెట్టుకుని బయలుదేరి తిన్నగా తన ఇల్లు చేరాడు. భార్య శివానీకి తన రెండు రోజుల అనుభవాలను వివరించాడు. అంతా విని, ఆశ్చర్యం చెందిన అతడి భార్య, "నువ్వు ప్రపంచంలోకెల్లా చాలా ధైర్యవంతుడివి, తెలివైనవాడివి!" అని మెచ్చుకున్నది.

"నీ నోటి నుంచి ఇలాంటి మాటలు వినాలనే నేను చాలా కాలంగా ఎదురు చూస్తున్నాను," అన్నాడు అప్పటికే బెదరికం నుంచి బయటపడిన ఘువారావు ఎంతో సంతోషంగా.



మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (12)

యువరాజు దయాగుణం!



షాజహాన్ చక్రవర్తికి నలుగురు కుమారులు. జ్యేష్ఠ కుమారుడైన దారాషుకో పరమ సాత్వికుడు; నిరంతర సత్యాన్వేషకుడు. ఆయన వేదాలనూ, ఉపనిషత్తులనూ ఆసక్తితో చదివాడు. వాటిలో కొన్నింటిని అరబిక్ భాషలోకి అనువదించాడు కూడా. తరచూ పండితులతో తాత్విక విషయాలను చర్చించేవాడు. వినోదాల పట్ల గాని, రాజకీయాల పట్లగాని ఏమాత్రం ఆసక్తి కనబరచేవాడు కాదు. ధైర్యశాలీ, శక్తివంతుడూ అయినప్పటికీ సైనిక విజయాలను గొప్పగా భావించలేదు. గౌరవ మర్యాదలతో, విద్యావివేకాలతో, వాక్చాతుర్యంతో ఎదుటివారి మన్ననలు పొందాడు. అవసరాల్లో ఉన్నవారిని ఉదారంగా ఆదుకునేవాడు.

ఆయన వేదవేదాంగాలపట్ల ఆసక్తి కనబరుస్తూ, నిరంతరం పండితుల చర్చలతో గడపడం, ఆయన ఆస్థానంలోని మతోన్మాదులకు ఆగ్రహం కలిగించింది. అయినా, చక్రవర్తి షాజహాన్‌కు జ్యేష్ఠ కుమారుడంటే అమితమైన ప్రేమాభిమానాలు కనబరచడం వల్ల, వాళ్ళేమీ చేయలేకపోయారు. విజ్ఞులైన ఆస్థానోద్యోగులు, దారాషుకోలో ఆయన ముత్తాత అక్బర్ చక్రవర్తి లక్షణాలు ఉండడం చూసి సంతోషించారు.

అయితే, మతోన్మాదులైన ఆస్థానోద్యోగులు మాత్రం, అన్న దారాషుకో పట్ల మిగిలిన సోదరులకు ద్వేషం కలిగించడానికి ప్రయత్నించారు. తాను అనుకున్నది సాధించడానికి ఎలాంటి క్రూర కృత్యానికైనా వెనుకాడని షాజహాన్ మూడవ కుమారుడైన ఔరంగజేబు, ఆ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోవడానికి సంసిద్ధుడయ్యాడు. 1657లో షాజహాన్ అస్వస్థుడయ్యాడు. ఆయన తదనంతరం దారా

షుకో రాజ్య సింహాసనానికి వారసుడయ్యే అవకాశం ఉన్నదని తెలియగానే, తమ్ముడు మురాద్ సాయంతో ఔరంగజేబు సింహాసనాన్ని ఆక్రమించడానికి సేనలతో రాజధానికేసి బయలుదేరాడు. తన తండ్రి మద్దతుతో, దారాషుకో ఎదుర్కొన్నప్పటికీ వరసగా మూడు యుద్ధాలలో పరాజితుడయ్యాడు. ఔరంగజేబు తన తండ్రిని కారాగారంలో పెట్టి తనను చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. సింహాసనాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన అతడి రెండవ సోదరుడు షుజా కూడా ఆరకానలో పలాయితుడుగా మరణించాడు. అర్ధరాజ్యం ఇస్తానన్న ఔరంగజేబు మాటను అమాయకంగా నమ్మి కారాగారం పాలైన మురాద్ శిరచ్ఛేదానికి గురి అయ్యాడు.

రాజధాని నుంచి భార్యతో సహా తప్పించుకున్న దారాషుకో, ఒక చోటినుంచి మరోచోటికి వెళుతూ మార్గమధ్యంలో భార్యను కూడా పోగొట్టుకున్నాడు. ఆఖరికి ఆఫ్ఘన సామంతు జీవానఖాన ఆశ్రయం పొందాడు. అంతకు పూర్వం ఒకసారి, జీవానఖానను ఏనుగు చేత తొక్కించి చంపమని షాజహాన ఆజ్ఞాపించాడు. ఆ సమయంలో దారాషుకో తండ్రిని శాంతపరచి జీవానఖాన ప్రాణాలను కాపాడాడు. అయితే, కృతఘ్నుడైన జీవాన్‌ఖాన్, ఆశ్రయం పొందిన ఆయన్ను ఔరంగజేబుకు అప్పగించాడు. దారాషుకో బందీగా ఆగ్రాకు తీసుకురాబడ్డాడు.

సింహాసనానికి న్యాయసమ్మతమైన వారసుడైన దారాషుకోను, కదలలేని ముసలి ఏనుగుపై కూర్చోబెట్టి ఆగ్రా నగర వీధులలో తిప్పారు. ఆ దృశ్యాన్ని చూసిన ప్రజలు ఆయన దురదృష్టానికి బాధపడ్డారు. "యువరాజా! తమరు నాకెన్నిసార్లు దానధర్మాలు చేశారు? ఇప్పుడు నాకు ఇవ్వడానికి తమ వద్ద ఏదీ లేదు కదా?" అని జనం నుంచి ఒక ఫకీరు దీనంగా విలపించాడు.

దారాషుకో వద్ద చిరిగి పోయిన కట్టుబట్టలు తప్ప మరేవీ లేవు. ఆయన ఫకీరుకు సలాం చేసి, తన ఒంటి మీద ఉన్న శాలువాను తీసి అతడి మీదికి విసిరాడు. దాన్ని చూసిన ప్రజలు యువరాజు దాతృత్వాన్ని వక్షనంగా ప్రశంసిస్తూ, కన్నీళ్ళు కార్చారు. వాళ్ళు తమ ప్రియతమ యువరాజును చూడడం అదే ఆఖరు సారి. ఔరంగజేబు కొందరు ఉన్మాదుల చేత న్యాయ విచారణ జరిపించి ఆయనకు మరణశిక్ష విధించేలా చేశాడు. 1659 ఆగస్టు 30వ తేదీ శిరచ్ఛేదం జరిగింది. -(ఎం.డి)

చందమామ క్విజ్-9 సమాధానాలు

1. సర్వత్రా వ్యాపించేవాడు.
2. హెరా.
3. 'పిప్పైన'.
4. చెన్నుడు.
5. కొచ్చిలోని జవహర్‌లాల నెహ్రూ ఇంటర్నేషనల స్టేడియం.
6. డేరియస.
7. విదేశపు ర్వగాథలు (జపాన) మేఘాలను తాకిన మొక్క.



విలువైన స్మారకం

విదిశా నగరాన్ని పాలించే శివవర్మ ప్రజారంజకుడుగా పేరు పొందాడు. వృద్ధుడైన ఆయనకు ఒక వింత కోరిక కలిగింది. వెంటనే ఆయన తన ఆస్థానంలోని నలుగురు మంత్రులను పిలిపించి, "ప్రజలు నన్ను శాశ్వతంగా గుర్తుంచుకోవాలి. ప్రజలు మరిచిపోకుండా, ఎప్పటికీ నన్ను గురించి గొప్పగా చెప్పుకునేలా ఒక స్మారకాన్ని నిర్మించదలిచాను. అది ఎలాంటిదైతే బాగుంటుందో చెప్పండి," అని అడిగాడు.

విష్ణుశర్మ అనే వృద్ధ మంత్రి, "మహాప్రభూ, విలువైన పాలరాతితో ఒక అద్భుత మందిరం నిర్మించవచ్చు," అన్నాడు.

"ఆ పాలరాతి మందిరంలో విలువైన రత్నాలను పొదిగిస్తే, వాటిని చూసినప్పుడల్లా, తమ వైభవాన్ని ప్రజలు గొప్పగా చెప్పుకోగలరు," అన్నాడు మరొక మంత్రి అనంతశర్మ.

"ఆ మందిరంలో తమ బంగారు విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే, దాన్ని చూసి ప్రజలు తమరు జీవించి ఉన్నట్టే భావించగలరు," అన్నాడు శివశర్మ అనే మూడవ మంత్రి.

ఆ ముగ్గురు మంత్రుల ఆలోచనలు విన్న తరవాత కూడా, తన అభిప్రాయాన్ని చెప్పకుండా మౌనంగా ఉన్న మణిశర్మకేసి చూస్తూ, "మీ అభిప్రాయం ఏమిటి అమాత్యా!" అని అడిగాడు మహారాజు.

"ముగ్గురు మంత్రుల సూచనలూ, తమ వైభవాన్ని చాటి చెప్పేవిగానే ఉన్నాయి. అయినా, కాలం ఎల్లప్పుడూ ఒకే విధంగా సాగదన్న సంగతి తమకు తెలియనిది కాదు గదా. ముందు ముందు ఎలాంటి మార్పులు వస్తాయో చెప్పలేం. పైగా ఇది కలికాలం. వచ్చే కాలంకంటే గడిచిన కాలమే సిత్యకాలం అని కొందరంటే, కాదు భవిష్యత్తులోనే మానవాళికి మంచికాలం రాగలదని విశ్వసించే వారూ ఉన్నారు. ఇందులో ఏది నిజమైనప్పటికీ, ఏకాలంలోనైనాసరే, సామాన్య ప్రజల మేలు కోరి చేపిన లే మన్ననల నందుకుం

వి.సి. రావు

టాయి. మంచి పనులు చేసువారే ప్రజల హృదయాలలో చెరగని స్థానం సంపాయించగలరు. అందుకని, ముగ్గురు మంత్రులు చెప్పిన పాలరాతి స్మారక మందిరం చుట్టూ పదిమందికి ఉపయోగపడేలా రకరకాల పూల చెట్లతో, ఫల వృక్షాలతో పెద్ద తోటను నాటి పెంచుదాం. వాటి మధ్య అక్కడక్కడా బాటసార్లైన ప్రజలు సేదతీరడానికి వీలుగా చిన్న చిన్న విశ్రాంతి గృహాలు నిర్మిద్దాం," అన్నాడు మణిశర్మ.

ఆ మాట విన్న మహారాజు, "చక్కగా చెప్పావు, మణిశర్మా! నీటి బుడగలాంటి జీవితం మరెంతకాలం ఉంటుందో చెప్పలేము కదా? ప్రజోపయోగకరమైన పనులను వెంటనే ప్రారంభించాలి. ఉత్తర దిశగా ప్రవహిస్తున్న భవతారిణి నదికీ, నగరానికీ మధ్య ఉన్న సువిశాల ప్రదేశంలో సుందరవనం కోసం మొక్కలు నాటే పనులు వెంటనే ప్రారంభించండి," అన్నాడు పరమానందంతో.

రాజుగారి అభీష్టానుసారం మంత్రి మణిశర్మ ఆధ్వర్యంలో మరునాడే మొక్కలు నాటే పనులు ప్రారంభమయ్యాయి. ఆ తరవాత ఏడాది తిరిగే సరికి రాజు మరణించడంతో, మిగిలిన ముగ్గురు మంత్రులూ మహారాజుకు ఇచ్చిన మాట ప్రకారం, వనం మధ్య పాలరాతితో స్మారక మందిరం నిర్మించి, రాజుగారి బంగారు విగ్రహం ప్రతిష్ఠించారు.

సంవత్సరాలు దొర్లిపోయాయి. కాలప్రవాహంలో మంత్రులు కూడా కాలధర్మం చెందారు. క్రమేణా స్మారక మందిరం శిథిలావస్థకు చేరుకున్నది. రాజుగారి బంగారు విగ్రహం ఎప్పుడో దొంగిలించబడింది. మణులు మాణిక్యాలు పోయినచోటు తెలియలేదు.

మణిశర్మ నాటించిన సుందరవనం మాత్రం ఇంకా కళకళలాడుతూ ఉంది. అయిన అక్కడక్కడ నిర్మించిన చిన్న చిన్న విశ్రాంతి గృహాలు బాటసారులకు నీడనిస్తూ ఉన్నాయి. తమ మీది బరువు మూటలు దించి, అలసట తీర్చుకోవడానికి పనికి వచ్చేలా బాటల పక్కన నాటించిన తెల్లబండలు, శ్రమజీవులకు ఇంకా సేద తీరుస్తూనే ఉన్నాయి. సుందరవనంలోని పుష్పాలూ, ఫలాలూ వాడుకుంటూ చుట్టుపక్కల ప్రజలు రాజు శివవర్మ తోటను ఇంకా స్మరించుకుంటూనే ఉన్నారు!





ఉచ్చనీచలు

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో బోధిసత్త్వుడు ఒక సింహంగా జన్మించాడు. ఆ సింహం ఒక కొండ గుహలో తన భార్యతో కూడా నివసిస్తూండేది.

ఒకనాడా సింహం అమితమైన ఆకలిగొని వున్నదై, కొండ పైనుంచి కిందికి చూసింది. కొండ కింద ఒక కొలను పక్కగల విశాలమైన పచ్చికమైదానంలో దానికి కొన్ని కుందేళ్ళూ, జింకలూ ఆడుకుంటూ, అటూ ఇటూ గెంతుతూ కనిపించాయి. వెంటనే సింహం ఒక రంకె పెట్టి, కొండ దిగి వాటివేపు వేగంగా ఉరికింది. అలా పోతూ అది కొలను పక్కన ఉండే ఊబిలో పొరబాటున పడిపోయింది. ఈలోగా సింహాన్ని చూసి కుందేళ్ళూ, జింకలూ భయపడి పారిపోయాయి.

ఊబి నుంచి బయటపడటానికి ప్రయత్నించిన కొద్దీ సింహం మరింత లోపలికి దిగబడసాగింది. అందుచేత అది కదలకుండా అలాగే వుండిపోయి, తనను రక్షించగల వారెవరైనా అటుగా వస్తారా అని ఎదురు చూడసాగింది.

ఆకటితో అలమటించుతూ ఆ సింహం ఒక వారంరోజులున్న పిదప, పక్కనే వున్న కొలనులో నీరు తాగటానికి నక్క ఒకటి వచ్చి, సింహాన్ని చూసి బెదిరి దూరంగా ఆగిపోయింది.

సింహం నక్కను చూసి, "నక్క తమ్ముడా! వారం రోజులుగా ఈ ఊబిలో చిక్కి, ఎంత ప్రయత్నించినా వెలుపలికిరాలేక చచ్చిపోయే స్థితిలో ఉన్నాను. నన్నెలాగైనా ఈ ఊబి నుంచి పైకి లాగి కాపాడి పుణ్యం కట్టుకో!" అని ప్రాధేయపడింది.

"అసలే ఆకలితో ఉన్నావు నన్ను చంపేస్తావేమో? నిన్నెలా నమ్మటం?" అన్నది నక్క భయపడుతూ.


"ప్రాణభిక్ష పెట్టిన ప్రాణిని చంపుతానా? నేనంతటి పాపాత్ముణ్ణి కాను. నన్ను, ఈ ఊబి నుంచి రక్షించావంటే, నీకు బతికి ఉన్న

న్నాళ్ళూ కృతజ్ఞతగా మాటాను. నా మాట నమ్ము!'' అన్నది సింహం.

నక్క సింహం మాటలు నమ్మి, ఎండు కట్టెలను తెచ్చి ఊబిలో పడవేసింది. వాటి మీద కాళ్ళూన్చి సింహం ఊబిలో నుంచి బయటికి రాగలిగింది.

తరవాత రెండూ కలిసి అరణ్యంలో వేటకు బయలుదేరాయి. సింహం ఒక జంతువును చంపింది. దాన్ని రెండూ సమంగా పంచుకు తిన్నాయి.

''ఇకనుంచీ మనం సోదరులం! నువ్వొక చోటా నేనొకచోటా ఉండటం దేనికి? నీ కుటుంబాన్ని మా గృహికే తీసుకురా! అందరం కలిసికట్టుగా జీవింతాం!'' అన్నది సింహం.



నక్క అంగీకరించి, భార్యతోసహా సింహం గృహిలో కాపిరం పెట్టింది.

సింహం వెంట తాను కూడా కాపిరం చెయ్యటం గొప్పగా ఉంటుందని నక్క ఈ ఏర్పాటుకు ఒప్పుకున్నదే గాని, తన జాతి వారికి దూరమైపోవటంలోగల నష్ట కష్టాలు తెలియక కాదు. సింహం కూడా నక్క చేసిన త్యాగాన్ని అర్థం చేసుకుని, ప్రతి స్వల్ప విషయంలోనూ తన మిత్రుణ్ణి తనతో సమంగా చూసుకుంటూ, నక్క మనసుకు ఏమాత్రమూ బాధ కలగకుండా ప్రవర్తిస్తూ రోజులు గడపసాగింది.

సింహం నక్కను ఎంత గౌరవంతో చూసినా సింహం భార్య నక్క భార్యను తక్కువగానే చూసేది. అయితే నక్క భార్య తన జాతి తక్కువను అమోదించినది కావటం చేత రెండు కుటుంబాల మధ్యా ఎట్టిపొరపొచ్చాలూ రాలేదు. అయితే కాలక్రమాన సింహానికీ, నక్కకూ కూడా పిల్లలు కలిగి, అవి సమంగా ఆడుకుంటుండటం చూసి సింహం భార్యకు మండిపోయింది.

తాము తక్కువనీ, సింహం పిల్లలు ఎక్కువనీ తెలియని నక్కపిల్లలు, సింహం పిల్లలతో భేదం పాటించకుండా కిందా మీదా పడి ఆడుకుంటున్నాయి.

ఉచ్చనీచల విషయం తెలియని సింహం పిల్లలు కూడా నక్కపిల్లలతో సమంగా ఆడుతున్నాయి.

ఇది చూసి ఓర్చలేని సింహం భార్య తన పిల్లలతో చాటుగా, ''మనం గొప్ప పుటక పుట్టిన వాళ్ళం. మీరా నక్కపిల్లలతో అంత చనువుగా ఆడరాదు. వాటిని దూరంగా ఉంచండి!'' అని చెప్పింది.

సింహం పిల్లలకు తల్లి బోధ కొంచెం కొంచెమే తలకెక్క సాగింది. అవి నక్క పిల్ల

లను లోకువగా చూ డటవ్రూ, వాటితో అడే టప్పిుదు అన్యాయ ం చెయ్య్యటవ్రూ, "వే వు గొప్పివాళ్ళం. వి వృ్మల్ని వే వు పోషిస్తు న్నావు. మాకు మీరు ఎదురు చెప్పకూడదు. వీ రు తక్కువవాళ్ళు కనక, తిట్టినా పిడి ఉండాలి!" అనటవ్రూ సాగించారు.

ఆడనక్కకు కష్టం వేసీ ఒకనాడు తన భర్తతో సీంహిం భార్య వైఖరి గు రించి చెప్పింది. సీంహింతో మర్నాడు వేటకు వెళ్ళేటప్పుడు నక్క, "వీ ది రాచజాతి. వే ం సావూ న్యలం. అందు చేత వు నం కలిసీ ఉండటం అంత వు ంచిది కాదు. వే వు వెళ్ళి మా వాళ్ళ మధ్య బతు కుతాం!" అన్నది.

ఆకస్మికంగా తవు వి త్రు డిలో కలిగిన ఈ వూ ర్పుకు ఆశ్చర్యపిడి సీంహిం కారణ వు డి గింది. నక్క జరిగినదంతా వివరంగా చెప్పింది.

ఆ రాత్రి గు హికు తిరిగి రాగానే సీంహిం తన భార్యతో, "న వ్వూ నక్క పిల్లల్ని చూ సీ అసిహ్యాపిడ్డావు కదా?" అని అడిగింది.

"అవును, ఆ తక్కువజాతి పిల్లలు వు న పిల్లలతో సివూ నంగా ఆదు కోవటం నాకేవీ బాగాలేదు. వీ కా నక్క ఏవి వు ందు పెట్టి వు ంచి చేసి కుందో నాకు తెలీదు. నా పిల్లలు పాడు కావటం వూ త్రం నేను ఒప్పను!" అన్నది సీంహిం భార్య.

"అదా సింగతి? నక్క నాకేం వు ందు పెట్టిందో చెబు తాను విను: నేను ఒకసారి వారం రోజులు ఇంటికి రాలేదు, జ్ఞాపికం ఉన్నదా? ఆ వారం రోజులూ నేను తిండి లేక వూ డు తూ ఊబిలో చిక్కాను. నా ప్రాణాలు పోతు న్న సివు య ంలో ఈ నక్క వచ్చి యు క్తిగా నన్ను ఊబి ను ంచి బయు టికి లాగింది. ఆనాడు ఆ ఆపిద సివు య ంలో నక్క గనక నన్ను ఆదు కోకపోతే నేనూ ఉండను, వు న పిల్లలూ ఉండరు! ప్రాణభి ´ పెట్టిన వాళ్ళ దగ్గిర ఉచ్చనీచలు పాటించడం వు హాపిచారం. అటు వంటి వాళ్ళను అవవూ నించటం రక్త సింబంధం గల బంధు వులను అవవూ నిం చటం లాటిదే!" అన్నది సీంహిం.

సీంహిం భార్య సిగ్గుపిడి నక్క భార్యకు ´వూ పిణ చెప్పుకున్నది.

తరవాత ఏడు తరాల దాకా సీంహిం సింతతీ, నక్క సింతతీ అదే గు హిలో ఎంతో సిఖ్యంగా కలిసీ సు ఖంగా జీవించారు.





రామాయణం

కొంతసుపిభరతు ఢు తండ్రి కోసం శోకించి, "అర్లు తే, అవ్మా, ఆయు న ఆఖర్ ´ణంలో నాకేవు న్నా చెప్పాడా? ఆయన ఆఖరు మాట లేవు టి?" అని అడిగాఢు.

"'ఓ రాఘ, ఓ ల´్మణా, ఓ సెతా,' అంటూ ప్రాణాలు వదిలార్ు, నాయు నా," అన్నది కైకేలు.


భరతు ఢు అవి త ఆశ్చర్యంతో, "అదే వి టి? రావు ఢూ, సెతా, ల´్మణు ఢూ దగ్గిర లేరా?" అని అడిగాఢు.

"అరణ్య వాసానికివెళ్ళారుగా, నాయనా? రావు ఢు నారబట్టలూ, జడలూ ధరించి అరణ్యానికి వెళుతుంటే, సీతా, లక్ష్మణుడూ కూడా వెళ్ళారు," అన్నది కైకేయి.

భరతు ఢు వు రింత ఆశ్చర్యపిడి, "ఏం? రావు ఢు ఏం పాపిం చేశాఢు? తను పాఢు పిను లేవీ చేయు డే! బ్రూ ణహిత్య చేసీన వాడికి విధించినట్టు అతనికి అరణ్యవాసిశి´ ఎంఢు కు వేశార్రా?" అన్నాఢు.

"అదేం కాఢు లే! వు హారాజు రావు డికి పిట్టాభిషకం చేసు యు త్నంలో ఉన్నట్టు విని, సేనాయు నను రెండు వరాలు కోరాను: ఈ పట్టాభిషకం నీకు చేసీ, రావు ణ్ణి పిధ్నాలు గేళ్ళ అరణ్యవాసానికి పింపివు న్నాను. వు హారాజు సిరే నన్నారు. కనక వసీష్ఠు ఢు మొదలైన వారంతా చెయ్యు వలిసీందంతా చేస్తారు. నీమూ చక్కగా పిట్టాభిషకం చేసి కో!" అన్నది కైకేలు.

కైకేయి చెప్పిన ఈ మాటలు విని భరతుడు వు ండిపిడి పేట్టవలసీన నాలు గు వూ టలూ పేట్టాఢు. "నీమాభర్తను చంపావూరావు ణ్ణి అడవికి పింపావూనీ వు ఖం చూస్తు పాపిం!" అన్నాఢు. "జ్యేష్ఠ డికి రాజ్యాభిషకం జరగటం ´త్రియు వంశ ధర్మవు ని నీకు తెలి



యుడా? రాముడు లక్ష్మణులు లేకుండానేనీ రాజ్యభారం ఎలా మోయగలననుకున్నావా?" అని అడిగాడు. "నే నిప్పుడే వెళ్ళి ఆ రాముణ్ణి పిలుచుకు వచ్చి రాజ్యాభిషేకం చేసి అతనికి దాస్యం చేస్తాను," అని తల్లితో చెప్పాడు. ఇంత పని చేసినందుకు కైకేయిని నిప్పుల్లో పడమన్నాడు, లేదా అరణ్యానికి వెళ్ళమన్నాడు, అదీ కాకపోతే గొంతుకు ఉరిపోసుకు చావమన్నాడు.

ఇంతలో మంత్రులు వారున్న చోటికి వచ్చారు. భరతుడు వారితో తనకు రాజ్యకాంక్ష ఏమీ లేదనీ, రాజ్యం కావాలని తాను తన తల్లితో చెప్పి ఉండలేదనీ, కైకేయి తన తండ్రిని వరాలు కోరటంగాని సీతా రామ లక్ష్మణులు అరణ్యానికి వెళ్ళిపోవటంగాని, దూరదేశంలో ఉన్న తనకూ, శత్రుఘ్నుడికీ తెలియనే తెలియదనీ స్పష్టంగా చెప్పేశాడు.


తరవాత భరత శత్రుఘ్నులు కౌసల్య వద్దకు వెళ్ళారు. ఆమెను ఆలింగనం చేసుకుని ఆమెతోబాటు తాముకూడా ఏడ్చారు. ఆమె భరతుడితో కైకేయి తనకు చేసిన ద్రోహం గురించి చెబుతూంటే, భరతుడికి తనను కూడా తన తల్లితో జతచేసినట్టు అనిపించింది. రాముడి అరణ్యవాసానికి తాను సమ్మతించలేదని అతను ఘోరమైన ఒట్లు పెట్టుకుని వేదన పడ్డాడు. కౌసల్య అతన్ని ఊరడించింది.

దుఃఖ సముద్రంలో ఉన్న భరతుడితో వసిష్ఠుడు, "నాయనా, ఈ విచారం కట్టిపెట్టి దశరథ మహారాజుకు ఉత్తర క్రియలు చెయ్యి," అని హెచ్చరించాడు.

తైల భాండం నుంచి పైకి తీసిన తండ్రి శవాన్ని చూసి భరతుడు, "నాయనా, నీవు పోయావు, రాముడడవిలో ఉన్నాడు. ఈ రాజ్యభారం ఎవరు మోస్తారు?" అంటూ కడు దీనంగా దుఃఖించాడు.

దశరథుణ్ణి పల్లకీలో ఎక్కించి నగరం బయటికి తీసుకుపోయారు. శవానికి ముందుగా ఋత్విజులు, వెండి బంగారు నాణాలు వెదజల్లుతూ; చందనమూ, అగరూ, గుగ్గిలమూ, మొదలైన ధూపాలు వేస్తూ నడిచారు. దశరథుడి భార్యలు పల్లకీలలో వెళ్ళారు. శవాన్ని చితిపై పెట్టాక దశరథుడి భార్యలు భరతుడితో బాటు చితి చుట్టూ అప్రదక్షిణంగా తిరిగారు. భరతుడు తండ్రికి నిప్పు పెట్టాక అందరూ నగరానికి తిరిగి వచ్చారు.

భరతుడు తండ్రికి పది దినాలు మైలపట్టి తరవాత రెండు రోజులపాటు శ్రాద్ధాలు చేశాడు.



బ్రాహ్మణులకు అన్నదానమూ, వస్త్రదానమూ, ఇతర దానాలూ చేశారు. పిదప మూడో రోజు అస్థిసంచయనం చేసేటప్పుడు భరతుడూ, అతనితోపాటు శత్రుఘ్నుడూ తండ్రిని తలుచుకుని వివశులై విలపించారు.


తరవాత ఒక చోట భరత శత్రుఘ్నులు జరిగినదాన్ని గురించి మాట్లాడుకుంటున్నారు; తన అన్న అయిన లక్ష్మణుడు తన తండ్రికి ఎందుకు అడ్డుపడలేదా అని శత్రుఘ్నుడు ఆశ్చర్యం వెలిబుచ్చుతూండగా, మంథర మహారాణీలాగా అలంకరించుకుని ఆట కోతిలాగా తయారై అటుగా వచ్చింది. ద్వారపాలకులు దాన్ని పట్టుకుని శత్రుఘ్నుడి దగ్గిరికి తెచ్చి, "ఇదుగో! అన్ని పాపాలకూ మూలమైన మంథర!" అన్నారు. శత్రుఘ్నుడు కోపావేశంతో మంథరను పట్టుకుని దాన్ని హతమార్చే ఉద్దేశంతో జరజరా ఈడ్చుకుపోసాగాడు. మంథర వెంట ఉండే దాసీలు బెదిరిపోయి కౌసల్య దగ్గిరికి పరిగెత్తారు. మంథర కప్పు ఎగిరిపోయేటట్టు కేకలు పెట్టసాగింది. కైకేయి మంథరను విడిపించటానికి వస్తే శత్రుఘ్నుడామెను నోటికి వచ్చినట్టు తిట్టాడు.

అప్పుడు కైకేయి పరిగెత్తివెళ్ళి భరతుణ్ణి పిలుచుకువచ్చింది.

భరతుడు శత్రుఘ్నుడితో, "ఆడదాన్ని చంపితావా? ఈ మాట తెలిస్తే రాముడు మన ముఖం చూస్తాడా? రాముడి ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ఆగాను కాని, నేను కైకేయిని ఎప్పుడో చంపి ఉండేవాణ్ణి కాదా? ఆ గూని దాన్ని వదిలిపెట్టు," అన్నాడు.

దశరథుడు పోయిన పధ్నాలుగో రోజు ఉదయం పెద్దలందరూ భరతుడి వద్దకు వచ్చి, "రాజపుత్రా, రాజ్యానికి నాయకుడు లేడు. అదృష్టవశాత్తూ జనంలో అరాజకం సాగలేదు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా నీమాటవెంటనే పట్టాభిషేకం చేసుకోవటం మంచిది," అన్నారు.

భరతుడు వారితో, "జ్యేష్ఠుడే రాజు కావటం మా వంశాచారం. అందుచేత నన్ను రాజు కమ్మని మీరు కోరటం ఉచితం కాదు. నా తల్లి కోరిందిగదా అని పట్టం కట్టుకోను. నేను అరణ్యానికి వెళ్ళి జ్యేష్ఠుడైన రాముణ్ణి రాజును చేసి తీసుకువచ్చి, అతనికి బదులుగా నేనే అరణ్యవాసం చేస్తాను. రాజ్యాభిషేకం అరణ్యంలోనే జరుగుతుంది గనక, అభిషేక సంబారాలన్నీ నా వెంట తీసుకుపోవటానికీ, నాతోబాటు చతురంగబలాలతో కూడిన సేనను వెంట



బెట్టుకు వెళ్ళటానికీ అవసరమైన ఏర్పాట్లు చేయండి," అన్నాడు.

భరతుడి ప్రయాణానికి బ్రహ్మాండమైన ప్రయత్నాలు జరిగాయి. అరణ్యం మధ్యగా చెట్లు నరికి, భూమి చదును చేసి దారులు వేశారు. నదులపై వంతెనలు కట్టారు. దారిలో అడ్డు వచ్చిన గోతులూ, చెరువులూ పూడ్చారు. దారి పొడుగునా అక్కడక్కడా బావులు తవ్వారు. విడిదికి తగిన స్థలాలు చూసి అక్కడ వీధులూ, ఇళ్ళూ గలిగిన శిబిరాలు నిర్మించారు. ఇలాటి శిబిరాలు సరయూ నదీ తీరం నుంచి గంగాతీరం వరకూ ఏర్పాటు చేశారు.

ఆ రాత్రి శంఖాలు మోగటమూ, భేరి వాయింపూ, వందిమాగధుల స్తోత్రాలూ విని భరతుడు నిద్ర లేచి, కంట నీరు పెట్టుకుని, "నేను రాజును గాను. నాకు స్తోత్ర పాఠాలూ, మంగళ వాద్యాలూ వద్దు," అని వాటిని నిలిపించాడు.

వసిష్ఠుడు తన పరివారంతో రాజసభకు వచ్చి, భరతుడి పట్టాభిషేకం జరిపించే ఉద్దేశంతో పురప్రముఖులనూ, మంత్రులనూ, గణనాయకులనూ, భరతుణ్ణీ, శత్రుఘ్నుణ్ణీ, ఇతర ముఖ్యులనూ వెంటనే పిలుచుకురమ్మని దూతలను పంపాడు. త్వరలోనే అందరూ వచ్చి సభను అలంకరించారు. దశరథుడు జీవించి ఉన్నప్పటిలాగే సభ కళకళలాడింది.

అప్పుడు అందరి సమక్షంలోనూ వసిష్ఠుడు భరతుణ్ణి రాజ్యాభిషేకం చేసుకోవలసిందిగా కోరాడు.

భరతుడు పెద్దలతో చెప్పిన మాటలే పేరోలగంలో మళ్ళీ చెప్పి, "నేను మీ అందరి సమక్షంలో రాముణ్ణి తీసుకురావటానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను. అతను రాకపోతే లక్ష్మణుడిలాగే నేను కూడా రాముడితోపాటు వనవాసం ఉండిపోతాను. నా ప్రయాణానికి ఏర్పాట్లు ఇదివరకే ఆరంభమయ్యాయి. మార్గం వేసేవారూ, మార్గరక్షకులూ మొదలైనవారు ముందే వెళ్ళిపోయారు. ఇంక నేను బయలుదేరటమే తరువాయి," అన్నాడు.

ఈ మాటలకు అందరూ సంతోషించారు. ప్రయాణానికి సేనలను అయత్తం చేయవలసిందిగా సుమంత్రుడు సేనాధ్యక్షులకు చెప్పాడు. అయోధ్యానగరానికి మళ్ళీ ప్రాణం వచ్చినట్టయింది.

మర్నాడు భరతుడు పెందలాడే లేచి ప్రయాణమయ్యాడు. అతని వెంట తొమ్మిది

వేల ఏనుగులూ, అరవైవేల రథాలూ, లక్ష గుర్రాలూ యోధులతో సహా కదిలాయి. కౌసల్యా, సుమిత్రా, కైకేయీ వాహనాలలో బయలుదేరారు. కైకేయికి పట్టిన దైన్యం దిగిపోయింది. తాను చేసినదానికి పశ్చాత్తాపపడుతూ ఆమె మిగిలినవారి కంటె ముందు కదిలింది. పౌరులు గుంపులు గుంపులుగా భరతుణ్ణి వెంబడించారు. రాముడికి ఇష్టులైనవారూ, వర్తకులూ, ఇతరులూ రాముణ్ణి చూడటానికి తాము కూడా ప్రయాణం కట్టారు. అనేక వేలమంది బ్రాహ్మణులు ఎడ్లబళ్ళెక్కి భరతుడి వెంట ప్రయాణమయ్యారు.

ఇంత పెద్ద బలగాన్ని వెంటబెట్టుకుని భరతుడు గంగాతీరాన్ని శృంగిబేరపురం వద్ద చేరుకుని, తన సైన్యాన్ని నది వెంబడి అక్కడక్కడా విడియమని ఉత్తరువిచ్చాడు. అతను మంత్రులతో, "మనం ఈ రాత్రికి ఈ తీరాన విశ్రమించి రేపు ఉదయానే గంగ దాటుదాం. నేనిప్పుడు నదిలో దిగి మా తండ్రికి తర్పణాలు వదులుతాను," అన్నాడు.

మహా సముద్రంలాటి సేన ఒకటి వచ్చి గంగ ఒడ్డు వెంబడి విడియటం గుహుడు గమనించాడు. రథంయొక్క టెక్కెం గమనించి ఆ రథం భరతుడిది అయి ఉంటుందని తెలుసుకున్నాడు. అతను తన ఆప్తులను చేరబిలిచి, "భరతుడు ఇంత సేనతో ఎందుకు బయలుదేరి వచ్చి మాటాడంటారు? రాముడు వనవాసం పూర్తిచేసి వచ్చి రాజ్యం అడుగుతాడేమో, అతన్ని అరణ్యం



లోనే చరాబద్దావు ని వచ్చిమాటాధ్రు . వు నం రావు ణ్ణి ఎలాగైనా ర౦ంచాలి. అతను నా వి త్రు ధ్రు . అంధు చేత వు నవాళ్ళను అయ్యు ధు వందల పిడవలు సీద్ధం చెయ్యమనండి. ఒక్కొక్క పిడవలోనూ నూరేసీవు ంది య్యు వకు లను ఏర్పాటు చేసీ, పిడవలు గంగకు అడ్డంగా ఉంచి, అంధు లోనే వీ కు అవసిర వై న్యవూ ంసివ్పూ , ఇతర ఆహారాల్పూ , ఉంచ్రు కుని జాగ్రత్తగా ఉండండి. భరతు డికి రావు డి పిట్ల ద్రోహబు ద్ధి లేకపొతే అతన్నీ, అతని సైన్యాన్నీ నిరాటంకంగా నది దాట నిద్దాం, లేకపొతే వు న పిడవలతో అటకా య్యు ంతాం,'' అన్నాధ్రు .

గు హ్రు ధ్రు ఈ కట్టు దిట్టాల్లు చేసీన అనంతరం రకరకాల ఫిలాల్పూ , తేనే కాను కగా తీసి కుని భరతు డివద్దకు వెళ్ళాధ్రు . గు హ్రు ధ్రు వస్తూ ండటం వు ంధు గానే తెలు సి కుని సి వు ంత్రు ధ్రు భరతు డితో, ''నిన్ను చూ డటానికి బోయ్య రాజైన గు హ్రు ధ్రు వస్తున్నాధ్రు . ఇతను బలవంతు ధ్రు , సివు ర్థు ధ్రు , రావు డికి వు ంచిస్నహితు ధు . అతన్ని తగిన విధంగా గౌరవించి నట్టయ్యు తే రావు ల౦ణు లు అరణ్యంలో ఎటు వెళ్ళారో వారి జాడకూడా తెలుస్తుంది,'' అన్నాధు .

''అయ్యు తే ఆ గు హ్రు ణ్ణి వెంటనే నా దగ్గిరికి తీసి కురా,'' అని భరతు ధ్రు సి వు ంత్రు ణ్ణి పింపాధ్రు . గు హ్రు ధ్రు భరతు డి సివు ౯నికి వచ్చి, తాను తెచ్చిన కాను కల్లు ఇచ్చి, ''తవు ధ్రు వస్తారని వు ంధు గా తెలిసీమాటే వు ంచి ఆతిథ్యవ్పూ , స్వాగతవ్పూ ఏర్పాటు చేసీ ఉండేవాణ్ణి. ఈ రాత్రికి వూ ఆతిథ్యం స్వీకరించి రేపిూద్రు ంధు కు సాగిపొధు ర్థు గాని,'' అన్నాధ్రు .

భరతు ధ్రు గు హ్రు డికి సింతోషం కలిగేటట్టు గా, ''రాజా, ఇంతకునకు నీమాటక్కడివే ఆతిథ్యం ఇస్తానన్నామూఆ వూ టకన్న వూ కు నీ వు ంచి హెచ్చు గౌరవం ఇంకేం కావాలి? వే వ్రు భరద్వాజ వ్రు ని ఆశ్రవూ నికివెళ్ళాలి, దారి చెప్పగలవా? ఇక్కడి నుంచి దారి చాలా కష్టివు ని విన్నాను ,'' అన్నాధ్రు .

''బాణాల్లు ధరించి వూ బోయ్య ల్లు వీ వెంట వస్తార్లు లెండి. నేను కూడా వెంట ఉంటాను . అంధు చేత మీకు దారి తెలు స్తునే పిని ఉండధు ,'' అన్నాధ్రు గుహ్రు ధ్రు .





అన్నింటికంటె నీచవృత్తి


పూర్వం వైశాలీనగరంలో రంగిశెట్టి అనే కిరాణావ్యాపారి ఉండేవాడు. వ్యాపారం మీద శెట్టికి సుఖంగా జరుగుబాటు కావటమే గాక, కొంత మిగులుతూ ఉండేది కూడా. అయినా శెట్టికి తన "బెల్లం, చింతపండు" వ్యాపారం ఎదుగూ బొదుగూ లేని వ్యాపారంగా కనబడింది. ఎన్నాళ్ళు అర్ధణా, కాణీ వ్యాపారం చేస్తూ నాలుగు డబ్బులు కూడబెట్టగలం అన్న అసంతృప్తి వెన్నాడసాగింది. ఎలాగైనా తను కూడా నగరంలోని చెప్పుకోతగ్గ ధనికుల్లో ఒకడు కావాలనీ అందుకు ఏదైనా మార్గం చూడాలనీ తీవ్రంగా ఆలోచించసాగాడు. కోటీశ్వరుడు కావటానికి ఇంకేదన్నా వృత్తి చేపట్టాలనిపించింది.

శెట్టి బుద్ధి ఇలా పెడతోవ పడుతూ ఉండగా, అతని పక్కవీధిలో ఉన్న ఒక లక్షాధికారి ఇంట దొంగలు పడి, లక్ష వరహాల విలువ చేసే వెండీ, బంగారమూ ఎత్తుకుపోయారు. పొద్దస్తమానం కొట్లో కూర్చుని అవస్థ పడడం కన్నా అలాంటి దొంగతనం ఒక్కటి చేస్తే జీవితాంతం హాయిగా బతకవచ్చుననిపించింది శెట్టికి.

తాను దొంగతనం చెయ్యాలంటే ముందుగా దొంగలను పరిచయం చేసుకోవాలి, ఆ వృత్తిలో సాధకబాధకాలు తెలుసుకోవాలి. దొంగలు రాత్రిపూట సమావేశమయ్యే స్థలాల కోసం వెతికి, చివరకు శెట్టి, ఊరిబయట పాడుబడిన శివాలయం దగ్గిర అర్ధరాత్రిపూట కొందరు దొంగలు చేరుతూంటారని తెలుసుకుని, అర్ధరాత్రికి ముందే అక్కడికి వెళ్ళి ఆలయం అరుగు మీద పడుకుని నిద్రపోతున్నట్టు నటించుతూ, దొంగల సంభాషణ ఆలకించసాగాడు.

శెట్టికి వాళ్ళ మాటలు వింటూంటే చెప్పరానంత ఆశ్చర్యం వేసింది. దొంగలకు ఎంత ధైర్యసాహసాలు కావాలి, ఎంత దూరదృష్టి, సమయస్ఫూర్తి ఉండాలి!

రోజూ రంగశెట్టిని అరుగు మీద చూస్తున్న దొంగలకు, అతను ఎవరో దిక్కులేనివాడనీ,



తవు కు ఎప్పుడైనా అవసరంవస్తే ఉపయోగ
పిడవచ్చుననీ అనిపించింది.

ఒకరోజు అర్ధరాత్రి ఇద్దర్ర దొంగలు చెరొక
కావడీ మోసుకొచ్చారు. వారిలో ఒకడు చిన్న
వాథ్ర , రెండోవాడు పెద్దవాడు. చిన్నవాడు దొంగ
నిద్ర నటిస్తున్న శెట్టిని లేపీ, ''వూ వు నిషీ
ఒకథ్ర రాలేదు . వూ తో వస్తావా? నీకు తగి
నంత వు ట్ట జెప్పితాంలే! వూ పిని నీకు కొత్త
అని భయపడవలసినపనిలేదు. మేం చెప్పి
నట్ట్ను చేస్తుచాల్రు . నిన్ను కాపాడేపై చీ వూ ది!''
అన్నాథ్ర .

అట్రు వంటి అవకాశం కోసివే ఎదు ర్రు
చూ స్తొన్న రంగిశెట్టి వాళ్ళు చెప్పినట్టు చేయ
డానికి సింతోషింగా ఒప్పొకున్నాథ్ర .

దొంగలు వు ంథ్ర శెట్టి అవతారం వూ ర్చే
శార్ర : అతని చొక్కా విప్పిసీ, తలకు తలగ్ర డ్డ
చు ట్టి, వ్రూ ఖానికి వు సీ పిఊవి , చిన్నగడ్డం
అంటించి, బట్ట ఎగకట్టించి, చేతికి కర్ర
ఇచ్చి, నెత్తిన గోతపు సంచీ పెట్టి, చేతికి
ఏడెనిమిది బెల్లపిూగడ్డలు ఇచ్చి, ''ఇక
పిద!'' అన్నార్ర .

దొంగతనానికి పొవాలంటే ఇంత తతంగం
ఉన్నదని శెట్టికి తెలియదు. తనని దొంగలు
నివు షాలలో ఒక రైతుగా మార్చేశారు. ఈ
ర్రూ పింలో తనన్ర చూ సీ తన భార్య కూడా
గ్ర ర్తించలేద్ర .

ఇలా ఆలోచించుకుంటూ పోతున్న శెట్టి
చీకట్లో చూ డక, దారిలో పిథ్ర కుని ఉన్న ఒక
వీధికుక్క తోక తొక్కాథ్ర . అది గట్టిగా వ్రు ర
గడం ప్రారంభించింది. శెట్టి ఒక్కసారిగా
అథ్ర ర్ర కుని, ''అమ్మో!'' అంటూ గట్టిగా
అరిచి చేతిలోని బెల్లపిూగడ్డలు జారవిడిచాథ్ర .
కుక్క వ్రు రగడం ఆపీ, బెల్లపిూగడ్డలన్ర నాక
నారంభించింది.

పేద్దదొంగ శెట్టితో, ''మనం వెళుతున్నది
దొంగతనానికి, నాయ్ర నా! పేండ్లి భోజనానికి
కాథ్ర . ఆ సంగతి గుర్తుంచుకుని కొంచెం
జాగర్తగా ఉండాలి,'' అని శెట్టికి మరికొన్ని
బెల్లపిూఉండలు ఇచ్చాథ్ర .

చిన్నదొంగశెట్టితో, ''కుక్క అరవటమూ,
వెంటనే వూ నటవ్రూ కొత్వాలు గవు నిస్తాథ్ర .
అతన్ర రాకవూ నథ్ర . వచ్చి రకరకాల ప్రిశ్నలు
వేస్తాథ్ర . మనని ఏమార్చి బుట్టలో వెయ్యటా
నికి ప్రయత్నిస్తాడు. నువ్వు నోరెత్తకు. అన్ని
ప్రిశ్నలకూ నేనే సమాధానం చెబుతాను,''
అన్నాథ్ర .

చిన్నదొంగ ఊహించినట్టే కొత్వాలు గ్ర ర్రం
వీ ద అట్ర గా వచ్చాథ్ర . అతన్ర కోపింగా,

''ఎవర్రా వీ ర ? అర్ధరాత్రి ఇలా వీధు ల వెంట తిరగరాదని తెలీదా? ఈవేళప్పుడు ఏం పని వీ ద బయ లు దేరార ? నిజంచెప్పండి,'' అని గద్దించాడు .

కొత్వాలు గొంతు వింటుంటేనే శెట్టికి గుండెల్లో అదు రు పుట్టింది.

''ఛీ, ఛీ! క్షణక్షణమూ ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని బతికే ఈ వ త్తి ఏం వ త్తి? ఇందు లో ఎంతలాభం ఉంటే ను టు కేం? ఇంతకుము ందు ఈ కొత్వాలు కాదు గదా, ఇంతకన్న పెద్ద అధికారిని చూసీ కూడా ఎన్నడూ భయ పిడలేదే,'' అను కున్నాడు రంగిశెట్టి.


చిన్నదొంగ కొత్వాలు తో, ''మా ది పిక్క గ్రామ ం రామా పురం దొరా! బెల్లమూటండలు అమ్ముకుందామ ని కావళ్ళ వేసి కొచ్చాం. ఈ చీకట్లో సత్రందారి తెలీక వీధు లన్నీ తిరు గు తు న్నాం. తమ రు కాస్తి సత్రందారి చూపించి పుణ్యంకట్టుకొండి,'' అన్నాడు ఎంతో అమా య కంగా.

''సత్రందారి చెబుతాను. ముందు మీ పేర్లు చెప్పండి. ఈ బొర్రవాడెవడు? కాయ కష్టం చేసువాడు లాగా లేడే!'' అన్నాడు కొత్వాలు శెట్టిని చూసీ.

శెట్టికి గుండె దడపుట్టింది.

''నాపేరు రాము లండి, వీడు మా అన్న కిష్టయ్య. ఈయ నమా రు బేరగాడు మ ంగయ్య. కాయ కష్టం చెయ్యకుండానే కూర్చున్న చోటు న ంచి కదలకుండా లాభాలు తిని బొర్ర పెంచాడు,'' అన్నాడు చిన్న దొంగ.

కొత్వాలు నవ్వి, సత్రందారి చెప్పి, ''ఓ ఘడియ లో సత్రం కేసీ వస్తాను . మీ రు



వు గ్గరూ ఉన్నారో, లేదో చూ స్తాను . జాగ్రత్త! వెళ్ళండి,'' అన్నాడు .

బ్రతు కు జీవూ అను కుంటూ , వు గ్గ రూ వు ందు కు సాగారు దొంగతనానికి. ఇప్పటికి శెట్టికి దొంగవ త్తి వీ ద పై ర్తిగా ఏవగింపూ కలిగింది. అడు గడు గు నా అబద్ధాలు ! ఊ ఊం భయం! ఇంకా దొంగతనం చెయ్యక వు నూ బు ఇలా ఉంటే, వ త్తి చేపిట్టినాక వు న శ్శాంతి పై ర్తిగా పోవడం ఖాయ ం. ''చచ్చినా ఈ వృత్తి లోకి దిగరాదు. ఎలాగైనా ఇక్కడి ను ంచి తప్పించు కు పోవాలి!'' అను కున్నాడు రంగిశెట్టి.

వు గ్గరూ ఒక పేద్ద ఇంటి వు ందు ఆగారు . అదే వాళ్ళు కొల్లగొట్టదలచు కున్న ఇల్లు .

''నేను తాళం పిగలగొట్టు తాను . వు నిద్ద రవూ లోపల పినివు గించు కుని వచ్చే దాకా ఇతను బయు ట కాపిలా ఉంటాడు ,'' అని కూడబలు క్కుని దొంగలు తాళం పిగలగొట్టి లోపిలికి వెళ్ళారు.


వెంటనే రంగిశెట్టి అక్కడిను ంచి మెల్లగా కదిలి, తన ఇంటికి బయు లు దేరాడు . అతను కొంతదూ రం వెళ్ళి గబగబా తమ వీధిమలుపు తిరు గు తూ ండగా రాజభటు లు ఒక దొంగను పెడరెక్కలు విరిచికట్టి, కొరడాలతో బాదు తూ చెరసాల కేసీ తీసు కుపోతూ కనిపించారు . దొంగ వెంట వాడి భార్యా, పిల్లలూ గోల గోలగా ఏడు స్తూ పోతు న్నారు . తెల్లవారవచ్చే సవు యం లో ఇది చూ సీన గ్రావు స్థు లెవరూ , ''అయ్యో, పాపం!'' అనలేదు .

శెట్టికి ఆ దొంగ వీ ద కొండంత జాలి వేసింది. ''ఇదేం వ త్తోగాని, పిట్టు బడ్డ వాణ్ణి ఎంత శి ంచినా లోకం ఇంకా శి ంచాలనే అను కుంటు ంది. ఎంత నీచవ త్తి. నేను పిట్టు బడినా నా గతీ ఇంతేగదా!'' అను కున్నాడు అతడు .

శెట్టి దొడ్డిదారిన లోపలికి వెళ్ళి, కొద్దిగా వి గిలి వున్న తన వేషం పై ర్తిగా కడిగేసు కుని, ప్రశాంత వు నస్సుతో తన ఇంటి అరు గు వీ ద పిడు కున్నాడు .

బాగా తెల్లవారినా నిద్రలేవని శెట్టిని అతని భార్య లేపి, కొత్వాలు ఇద్దరు దొంగలను తెల్ల వారు రూ వు న పారిపోతుంటే, వెంటతరిమి కత్తులతో చంపిన వార్త చెప్పింది.





అజేయుడు గరుడుడు!

చంద్రపురంలో చోటుచేసుకున్న అనివార్య పరిస్థితుల దృష్ట్యా పట్టాభిషేకం - వివాహం వాయిదా పడ్డాయి. వజ్రపురి రాజు వెంట అతిథులు కొందరు అప్పటికప్పుడే అక్కడి నుంచి బయలుదేరారు. రాజగురువు, ఆస్థాన జ్యోతిష్కుడు మహారాజును దర్శించి ఆలోచనలు జరిపారు.

అదే సమయంలో అక్కడ పర్వత గుహలలో రవీంద్రదేవుడు అసహనానికి లోనయ్యాడు.




ఒక కోయయువకుడు అక్కడికి హడావుడిగా వచ్చాడు.



రవీంద్రదేవుడు, గుహను సమీపిస్తూండగా, ఇద్దరు మనుషులు గుర్రాల పైనుంచి దిగుతున్నారు.







నరేంద్రదేవుడు గంభీరంగా చూడసాగాడు.

నన్ను చూడడానికి ఇంత శ్రమపడి గుహలకు రావలసింది కాదు.

ఆదిత్యుడి వివాహం వాయిదా పడిందా?

వివాహమూ, పట్టాభిషేకమూ వాయిదా పడ్డాయి; అందువల్ల తిరుగు ప్రయాణంలో నిన్ను చూడాలని నిర్ణయించాను.

అవును. వధువు హఠాత్తుగా అస్వస్థతకు గురయింది.

ఆ రోజు ఒక కోయయువతి నీతోపాటు వచ్చింది కదా?

ఆమెను రాజభవనం ద్వారం వద్ద వదిలి పెట్టాను. ఆ తరవాత చూడలేదు.

నరేంద్రా, నిన్ను మళ్ళీ చంద్రపురికి ఆహ్వానించమని మహారాజు మహేంద్రవర్మను వేడుకున్నాను. అయితే, ఆయన ఏమాత్రం అంగీకరించలేదు. మహారాణి బంధువే అయినప్పటికీ, నీ కుమారుడి పట్ల ఆయనకేదో ఆగ్రహం ఉన్నది.

మీ కుమారుణ్ణి యౌవరాజుగా చేయాలని మా రాజుగారు అభిలషిస్తున్నారు. మేము అందుకు కావలసిన ప్రయత్నాలన్నీ చేయగలం.

ఇప్పటికే మేము కొన్ని పథకాలు ఆలోచించాం....

...నీకు కాళ్ళుచేతులు తిరిగి రాగలవని చెప్పారు. ఈ గుహలలో ఎందుకు బసచేస్తున్నావు. నీకు కావలసిన వాటిని సమకూర్చడానికి మా మనుషులను పంపిస్తాను. కావాలంటే నువ్వు వజ్రపురికి రావచ్చు!


కాళ్ళు చేతులు మళ్ళీ పొంది, నా కోరిక నెరవేరేంతవరకు నేను ఇక్కడే ఉండాలి విక్రమ్.

సూర్యాస్తమయం వేళకు, విశ్రమసింహుడూ, పుష్పరాజూ, గుహలను వదిలి, తమ అనుచరులను కలుసుకోవడానికి గుర్రాలపై పయనమయ్యారు.




రవీంద్రదేవుడు తననెవరో పేరుపెట్టి పిలవడం విన్నాడు.
భూతవైద్యుడై ఉంటాడు!


వాళ్ళేదయినా శుభవార్తను తీసుకువచ్చారా?
శుభవార్తే!



వివాహం జరగలేదు. ఆ కోయయువతి తిరిగి వచ్చిందా?
లేదు. మన గురువుగారు ఆదేశించిన పనులన్నిటినీ పూర్తిచేశాకే ఆమె తిరిగి రాగలదు.


గుర్రాలపై ఇద్దరు వెళ్ళడం భూతవైద్యుడు చూశాడు.
వాళ్ళు ఎవరై ఉంటారు?
ప్రధాన మంత్రి; విక్రమసింహ మహారాజు. మా తండ్రిని కలుసుకోవడానికి వచ్చారు.


వివాహం, పట్టాభిషేకం వాయిదా పడ్డాయి. నిజమే. అయినా అవి మళ్ళీ జరగవని ఎవరు చెప్పగలరు?


అదిత్యుడికేదైనా జరిగితే?


లేక మహారాజుకే ఏదైనా జరగవచ్చుకదా?
నువ్వు ఓర్పు కోల్పోతున్నావు రవీంద్రదేవా! నీ ప్రశ్నలు నాకు నచ్చడం లేదు.



అక్కడ చంద్రపురిలో...
మహా ప్రభువులు నిన్ను వెంటనే చూడాలంటున్నారు. రాజగురువు, ఆస్థాన జ్యోతిష్కుల కోసం ఎదురు చూస్తున్నప్పుడు - నిన్న ఒక కోయయువతి రాజభవనంలో ప్రవేశించి అరుణ ఉంటున్న గదికేసి వెళ్ళిందన్న సంగతి భటుల ద్వారా తెలియవచ్చింది.
ఎవరామె వీరబాహూ? ఆమె రాజభవనంలోకి ఎలా ప్రవేశించగలిగింది?



వజ్రపురి ప్రధానమంత్రి వెంట వచ్చిందని భటులు చెప్పారు.
మరి అరుణ గదిలోకి ఎలా వెళ్ళగలిగింది?


ప్రధాన మంత్రి, ఆమే కలిసి లోపలికి రావడం భటులు చూశారట. ఆమె అక్కడి నుంచి అరుణ గదికి వెళ్ళి ఉండవచ్చు!
అరుణ గదిలోని గందరగోళమంతా ఆమె సృష్టే అయి ఉంటుంది.


కొందరు కోయలకు క్షుద్రవిద్యలు తెలుసు! ఆమె వజ్రపురి రాజుతో తిరిగి వెళ్ళిందా!
వాళ్ళతో వెళ్ళలేదనే భటులు చెబుతున్నారు.



భగవంతుడా! అంటే ఆమె ఇంకా భవనంలో ఎక్కడో ఉన్నదన్న మాట!
వెదకడం అప్పుడే ప్రారంభించారు. ద్వారాల వద్ద కనిపిస్తే, ఆమెను ఆపి, నాకు కబురు చేయమని భటులను ఆదేశించాను.


రాజగురువు, జ్యోతిష్కుడు ఇంకా రాజుతో చర్చిస్తూండడం ఆదిత్యుడు, వీరబాహు చూశారు.


చాలా జాగ్రత్తగా పరిశీలించాక, నేను రెండు తేదీలను ఎంపిక చేశాను. వివాహానికి ఎలాంటి అవరోధమూ రాదని భావిస్తున్నాను.
జ్యోతిషాచార్యా! మహా రాజుగారికేదైనా చెడ్డ రోజులు జరుగుతున్నాయా? ఒక సంవత్సరం క్రితం ఆయన రాజధానికి దూరంగా గడిపిన సంగతి తమరెరిగినదే కదా?
నిజమే, మనం అలాంటి అవాంతరాలను పరిగణనలోకి తీసుకోలేదు. జ్యోతిషాచార్యా, తమరు నా జాతక చక్రాన్ని వెంటనే పరిశీలించాలి.
మహారాజుగారి అభీష్టానుసారం నడుచుకుందాం.
అది అవసరమా? ఆయన ఇంకా మన మహారాజుగారు!
-(ఇంకావుంది)

మన సాంస్కృతిక ఉత్సవాలు

కురుక్షేత్ర ఉత్సవం



హర్యానాలోని కుర్ు ే్రం అనగానే వు నకు రెండ్రు విషియూ లు స్ఫ్ఫరణకు వస్తాయి . మొ దటిది వు హాభారత గాథలోని కుర్ు పాండవ యు ద్ధం! ఆ మహా సంగ్రామం పద్ధెనిమిది రోజులపాటు ఇక్కడే జరిగింది. రెండవది భగవద్గీతోపదేశం. కుర్ు ే్రంలో ఉభయూసనలూ మోహరించార్ు . శ్రు వి ^ంలో ఉన్న భీష్మ ద్రోణాది గు రు మూలనూ , బంధు వి త్రు లనూ చూ సి, కేవలం రాజ్యం కోసిం వీళ్ళందరినీ హితవూ ర్చాలా? అన్న సింధిగ్ధావస్థకు లోనై విషాదగ్రస్తుడయ్యా ్యడ్రు పాండవవు ధ్యముడైన అర్జు ను డ్రు . అప్పుడ్రు పార్థసారథిగా ఉన్న శ్రీక ష్ణ పిరవూ త్మ అర్జు ను డికి కర్తవ్యబోధ చేసీ, అతన్ని కర్యోన్ముఖు ణ్ణి చేశాడ్రు . శ్రీక ష్ణు డ్రు కుర్ు ే్రంలో అర్జు ను డికి చేసీన బోధనలనే హీందు మూలు 'భగవద్గీత' అని భక్తితో కీర్తిస్తార్రు . ఆ విధంగా కుర్ు ే్రం భగవద్గీతకు జన్మస్థానంగా భావించబడు తు న్నది. ఇక్కడ యే టా ఒకవారం పాటు 'గీతా జయు ంతిని' కుర్ు ే్ర ఉత్సవంగా జర్ు పుకుంటార్రు . ఈ సింవత్సరం ఈ ఉత్సవం డిసేంబర 1–7 తేదీల వు ధ్యజర్రు గను న్నది. ఈ ఉత్సవానికి దేశం నల్రు వ్రూ లల ను ంచీ వేలాది వు ంది యూ త్రికుల్రు వస్తూ ంటార్రు .ఈ ఉత్సవ కాలంలో కుర్ు ే్రం దర్శించడాన్ని వు రు వరాని ఆధ్యాత్మిక, సాంస్కృ తిక అను భవంగా పిరిగణిస్తార్రు .

హీందు మూలకు అత్యంత పవిత్రమైన గ్రంథం భగవద్గీత. జీవితంలో ఏమార్గంలో పయనించినప్పిటికీ, ఏ పై జా విధానాన్ని అను సిరించినప్పిటికీ ఫిరవాలేదు ; వు నిషీ తన పిుోగతికి చేసు ప్రితి ప్రియు త్నం, ప్రితిఒక్కరి అభ్యు దయూ నికి దోహదం చేసులా ఉండాలన్న ఉదాత్త ఆశయు ంతో వు ందు కు సాగినంత కాలం దాన్ని గుర్తించి గౌరవించాలన్న ఆధార సత్యాన్ని చాటి చెబుతుంది భగవద్గీత.

ఉత్సవ సివు యు ంలో యూ త్రికుల్రు బ్రహ్మసిరోవరంలోనూ , సిన్నిహీచ సిరోవరంలోనూ స్నానవూ చరించడం ఎంతో పిుణ్యప్రిదంగా భావిస్తార్రు . ఏడ్రు రోజులపాటు గీతా పారాయ ణం, భగవద్గీత ఉపిన్యాసాల్రు , భారత కథల ప్రిసింగాల్రు , నాటకాల్రు , భక్తిగీతాల ఆలాపన మొదలైనవి జరుగుతాయి.

ఈ పివిత్ర భూ వు ని గౌతవు బు ద్ధు డ్రు , పిది వు ంది శిక్కు గు రు మూలు సిందర్శించార్రు .

న్యూట్రిన్ క్విజ్ - 2 

సివూ ధానాల్రు :

1. బి. వు ధ్యప్రిదేశ , 2. ఎ. నర్మద.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

రంగు రక్షణ



మన కళ్ళు ఎర్రబడితే వు న దరిదాపులకు రావడానికి ఎవరైనాసరే వెనకాడుతారు. మన కళ్ళకలక జబ్బు వాళ్ళకు అంటు కోగలదనే భయ వే అందు కు కారణం. కప్పి కళ్ళు ఎర్రగా ఉండడంవల్ల కొన్ని ప్రాణు లు దాన్ని సివీ పీంచడానికి సాధ్య పిడటంలేదు . కారణం దాని కంటిజబ్బు కాదు . అది కప్పి తనను తాను కాపాడు కునే ఉపాయ ం.

వు ధ్య అమెరికాలోని వర్షపు అడవులలో నివసించే ఎర్రకళ్ళ కప్పి , తన కళ్ళ రంగు నూ , శరీరం రంగు నూ శత్రు వుల బారి వు ంచి తనను ర ించు కోవడానికి ఉపయోగించు కుంటు న్నది. ఈ కప్పి ఎర్రకళ్ళ చుట్టూ నీలం, పసుపు చారలతో ప్రకాశవంతమైన పచ్చటి రంగు శరీరం కలిగి ఉన్నది. చూపుకు అడ్డు రాకుండా కనుగుడ్లను కాపాడే మూడో కనురెప్ప కూడా దీనికి ఉన్నది.

ఈ కప్ప తన శరీరం రంగును పరిసరాలతో కలిసిపోవడానికీ, శత్రువులను బెదరగొట్టడానికీ రెండు విధాలు గానూ ఉపయోగించుకుంటుంది. ఇది ఎక్కువ కాలం చెట్ల మధ్యే నివసిస్తుంది. దీని శరీరం రంగు చెట్లతో అందంగా కలిసిపోతుంది. అక్కడి ప్రకృతి పరిసరాలను బట్టి, ఈ కప్ప శరీరం రంగు లేత రంగుగానో, ముదురు రంగుగానో ఉండడం ఇక్కడ చెప్పుకోతగ్గ మరో విశేషం.

మన పరిసరాలు



గుమ్మడికాయల పోటీ

యేటా ప్రపంచ వ్యాప్తింగా ఉన్న వందలాది వు ంది రైతులు తావు పిండించిన అతి పేద్ద గు వు్మడి కాయ లను ప్రదర్శించడానికి గు వి గూ డు తార్ర . తావు పిండించినవే వు గతా వాటికన్నా పేద్దవిగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఉత్సాహిపిడతార్ర . ఇప్పిటి వరకు ఓరిగానకు చెందిన స్టైవ డెల్గటాస్ అనే రైతు అతి పెద్ద గు వు్మడికాయు ను పండించి రికార్డు కైవసం చేసుకున్నాడు. ఆయు న పిండించిన గు వు్మడికాయ బరు వు6 2 8కి. గ్రా.

ఇటు వంటి బ్రహ్మాండమైన గుమ్మడికాయలను పండించడం ఆషామాషీ వ్యవహారం కాదని ఈ పోటీలను నిర్వహించే యాండ్రూ సాబిన్ చెబుతున్నాడు. అందుకు ఎంతో శ్రమ, కృషి, పట్టుదల అవసిరవు ని చెబుతున్నాడు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద క్యారట్ 9కి. గ్రా. ఆపిల్ 2 కి.గ్రా. క్యాబేజ్ 5 6కి. గ్రా. బరువుగలవిగా రైతులు పండించగలిగారు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?



వెక్కిళ్ళు

నవ్వు మంచి ఔషధం అంటారు. ఇటీవల 'నవ్వు చికిత్స' అనే మాట కూడా అక్కడక్కడా వినిపిస్తోంది. నవ్వు మనుషులలోని ఒత్తిడిని తగ్గించి ఉత్సాహాన్ని కలిగిస్తుందనడంలో సందేహం లేదు. అయినా ఏదైనా మోతాదు మించితే అనర్థాలు తప్పిపోవు కదా. ఆహారం మితిమించి తింటే, ఆయాసం అజీర్ణం తప్పించుకోలేం. అదే విధంగా అమితంగా నవ్వే వ్యక్తి మధ్య (డయాఫ్రం) నియంత్రణ కోల్పోతాడు; అది హఠాత్తుగా సంకోచిస్తుంది. దాంతో కంఠంలోని స్వరనాళాలు వేగంగా మూసుకుపోతాయి. దాంతో వెక్కిళ్ళు వస్తాయి. ఊపిరి బిగబట్టడం బొగ్గుపులుసు వాయువును పుట్టించి వెక్కిళ్ళను ఆపుతుంది.

అమెరికాలోని ఐయోవాకు చెందిన చార్లెస్ ఓస్బోర్న్ అనే వ్యక్తి 69 గంటల పాటు నిమిషానికి 46 సార్లు వెక్కిళ్ళు కొనసాగించి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

మన దేశం క్విజ్



ఇక్కడి సూక్తుల ద్వారా వాటిని చెప్పిన మన పెద్దలను స్మరించుకుందాం:

1. "మనిషిలో నిక్షిప్తమై ఉన్న పరిపూర్ణత్వాన్ని బహిర్గతం చేసేదే విద్య!" ఈ సూక్తి ఎవరిది?
2. "బలం భౌతిక సామర్థ్యం నుంచి రాదు; అజేయమైన సంకల్పం నుంచే ఆవిర్భవిస్తుంది!" ఇలా చెప్పిన వారెవరు?
3. "బలహీనులు క్షమించలేరు. క్షమించే గొప్ప గుణం బలవంతులకే ఉంటుంది." ఇది ఎవరి నోటి నుంచి వెలువడిన మాట?
4. "క్రీడాస్ఫూర్తితోనే ఆటలను ఆడాలి," అని మనకు సలహా ఇచ్చిన వారెవరు?
5. "జ్ఞానం అన్నది మన మెదడు మారుమూల పొరలలో ఎక్కడో దాచి ఉంచవలసినది కాదు," అని చెప్పినవారెవరు?

(సమాధానాలు 66వ పేజీలో)

న్యూట్రిన్ కంటెస్ట్ - 3



అనే పదం ఎన్నిసార్లు వచ్చిందో లెక్కగట్టండి. ఒక కాగితం తీసుకుని అందులో సమాధానం రాసి, మీ పేరు, పుట్టిన తేది, తరగతి, పాఠశాల పేరు, పిన్‌కోడ్‌తో సహా ఇంటి పూర్తి చిరునామా రాసి, చందమామ ఇండియా లిమిటెడ్, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈక్కాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097 చిరునామాకు నవంబర్ 31వ తేదీలోగా పంపండి.

మీకోసం ఒక ఆకర్షణీయమైన బహుమతి★ కాచుకుని ఉంది.





ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



KALANIKETAN BALU



KALANIKETAN BALU

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు ఫిబ్రవరి 2007 సంచికలో ప్రచురిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ.100 బహుమానం.
ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ -600097.

అభినందనలు

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫొటో : ఇక వెళదాం రా మరి!
రెండవ ఫొటో : ఆగు, పాలు తాగొద్దామరి?



అక్టోబర్ నెల పోటీ ఫలితాలు

డి.వి. శ్రీవిద్య
డాటరాఫ డి.కె. వాసుదేవ
10-105/1, పి.వి.ఎన. కాలనీ
మల్కజగిరి, హైదరాబాద్ - 500 047
(ఆం.ప్ర)

సమాధానాలు :

1. స్వామి వివేకానంద.
2. మహాత్మాగాంధీ.
3. రవీంద్రనాథ టాగూర్.
4. జవహర్‌లాల నెహ్రూ
5. డా. సర్వేపల్లి రాధాకృష్ణన.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

వంట గ్యాస్‌ను పొదుపుచేయడం ఎలా?

బృంద చిక్కులో పడింది. వాళ్ళింట్లోని సిలిండర్‌లో గ్యాస్ అయిపోవచ్చింది. రీఫిల్స్ కొరత వల్ల ఇంకో వారం వరకు సిలిండర్ సరఫరా ఉండదని ఏజెన్సీవాళ్ళు చెప్పేశారు. ఇంట్లో పిల్లలకూ, భర్తకూ అత్తమామలకూ వంటచేయడానికి ఇప్పటికే నానా అవస్థ పడుతున్నది. ఇప్పుడనగా ఊరి నుంచి మేనమామ, మేనత్తలు దిగారు. బృంద పడే ఇబ్బందిని చూసి, "దిగులు పడకు బృందా, వంటపనులు నేను చూసుకుంటాను," అన్నది మేనత్త.

ఆ క్షణం నుంచి వంటగదిలో వంటపనులన్నీ అత్తయ్యే చూసుకోసాగింది. ఆరోజు ప్రశాంతంగా గడిచిపోయింది. మరునాడు అత్తయ్య గ్యాస్ అయిపోయిందని చెప్పగలదని బృంద ఎదురు చూసింది. అయితే, అలాంటిదేమీ జరగలేదు. బృంద అదెలా సాధ్యమయ్యిందని అత్తయ్యను అడిగింది. "గ్యాస్‌ను పొదుపు చేయడానికి చేయవలసినవన్నీ చేశాను బృందా. నువ్వు నిర్లక్ష్యం చేసిన కొన్ని విషయాలను నేను పాటించాను. నీ కుటుంబ అవసరాలకు అనుగుణంగా నువ్వు రకరకాల వంటకాలకోసం నాలుగైదు సార్లు వండడం చూశాను. దాన్ని మళ్ళీ వేడిచేస్తున్నావు. దానికితోడు వంటగదిలో లభించే పాత్రలను నువ్వు సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు. నేను అక్కడున్న పెద్ద కుక్కర్‌ను ఉపయోగించి, అన్నం, పప్పు, కూరగాయలు అన్నీ ఒకేసారి ఉడికించి, హాట్ బాక్సులో పెట్టి, అవసరమైనప్పుడు వడ్డించాను. అందువల్ల మళ్ళీ మళ్ళీ వేడిచేయవలసిన అవసరం లేదు. ఇలా చేయడం వల్ల వంటగ్యాస్ బాగా ఆదా అవుతుంది," అన్నది అత్తయ్య.

"అలాగా! ఈ చిన్న విషయాలు కూడా నాకు ఇన్నాళ్ళు తెలియకుండా పోయాయి! ఇకపై వంట ఒక్కసారిగానే చేసి, అందరూ కలిసి కూర్చుని తినేలా చూస్తాను," అన్నది బృంద సంతోషంగా.

chandamama (Telugu) Dec. 2006 RNI No. 1114/57. Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08